తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
సోమవారం 23 సెప్టెంబర్ 2024
పేజీలు : 17

# నాలుగు రోజులు భారీ వర్షాలు..

**ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ**

**పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు**

హైదరాబాద్

తెలంగాణలో రాగల నాలుగురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, - మిగతా2లో



# పేదలకు తీపికబురు!



- ఇల్లు లేనివారికి త్వరలోనే శుభవార్త!
- ఇందిరమ్మ ఇళ్ళ పథకం విధి విధానాలు, మార్గదర్శకాలపై కసరత్తు
- అర్హుల ఎంపిక చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది
- క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టిన తర్వాత అర్హులను ఎంపిక చేయాలని భావిస్తోంది
- మార్గదర్శకాలు, విధివిధానాలను వారం, పది రోజుల్లో ఖరారు
- ఈ పథకాన్ని కేంద్రం అందించే ప్రధానమంత్రి ఆవాస యోజన పథకానికి అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్

ఇళ్లు లేని పేదలకు త్వరలో తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించనుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు అవసరమైన విధి విధానాలను ప్రకటించనుంది. ఈ మేరకు మార్గదర్శకాలు, విధివిధానాలను వారం, పది రోజుల్లో ఖరారు చేయనున్నట్లు తెలిసింది. ఆ దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ పథకాన్ని కేంద్రం అందించే ప్రధానమంత్రి ఆవాస యోజన పథకానికి అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది. వాటిలో ఇంటి కోసం వచ్చిన దరఖాస్తులు దాదాపు 82 లక్షలు, అర్బన్ పరిధిలో 23.5 లక్షలు, రూరల్‌లో 52.5 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మరో శుభవార్త చెప్పడానికి రెడీ అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా పాలన పేరుతో ప్రజల వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలను - మిగతా3లో

# మౌనంగానే వ్యూహ రచన



- తన వ్యవసాయ క్షేత్రంలోనే సేద తీరుతున్న కేసీఆర్
- అడపాదడపా పార్టీ నేతలను కలుస్తున్నారు.
- కానీ, రాజకీయంగా ఆయన బయటకు వచ్చి చాలా రోజులైంది
- గులాబీ శ్రేణులను, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు నిరుత్సాహపరుస్తోంది

హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత.. తుంటి ఎముకకు గాయం కావడం ఆయన్ని మరింత నీరసించేలా చేసింది. ఎంపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా? ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సెషన్‌కు తొలిరోజు హాజరైనా? ఆయన మునుపటిలా యాక్టివ్‌గా లేరు. తన వ్యవసాయ క్షేత్రంలోనే సేద తీరుతున్న కేసీఆర్, అడపాదడపా పార్టీ నేతలను కలుస్తున్నారు. కానీ, రాజకీయంగా ఆయన బయటకు వచ్చి చాలా రోజులైంది. ఇప్పుడిదే అంశం.. గులాబీ శ్రేణులను, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు నిరుత్సాహపరుస్తోంది. ఇన్నాళ్లూ ఎలా ఉన్నా? ఇప్పుడు తెలంగాణ రాజకీయం మరోసారి రగులుతోంది. అధికారపక్షంతో నువ్వా? నేనా? అన్నట్టుగా తలపడుతోంది ప్రతిపక్ష బీఆర్ఎస్. ఎమ్మెల్యేల ఫిరాయింపుల నుంచి, పీఏసీ చైర్మన్ పదవి వివాదాస్పదం అవడం దాకా?. రుణమాఫీ నుంచి సెక్రటేరియట్ ముందు రాజీవ్ విగ్రహ - మిగతా3లో

# పేదలకు తీపికబురు

-మొదటిపేజీ తరువాయి

అందించడమే కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుంది. ఇదే క్రమంలో తాజాగా ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించిన క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పైన తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

ఇందిరమ్మ ఇళ్ళ విషయంలో తెలంగాణా ప్రభుత్వ నిర్ణయం ఇందిరమ్మ పథకం ద్వారా నిరుపేదలకు ఇల్లు ఇచ్చే విషయం పైన మరో 10, 15రోజులలో కీలక ఆదేశాలు వెలువడే అవకాశం ఉందని సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కేంద్రం అందించే ప్రధానమంత్రి ఆవాస యోజన పథకాన్ని కూడా అనుసంధానించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇక దీనితో ఇటు రాష్ట్రప్రభుత్వం నుంచి అందే నిధులే కాకుండా, కేంద్రం నుంచి కూడా నిరుపేదలకు ఇళ్ళ నిర్మాణానికి కావలసిన నిధులు అందుతాయి. ఇందిరమ్మ ఇళ్ళ పథకం విధి విధానాలు, మార్గదర్శకాలపై కసరత్తు తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయాలన్న క్రమంలో ఇతర



రాష్ట్రాల్లో అమలవుతున్న హౌసింగ్ స్కీమ్ మార్గదర్శకాలు, విధివిధానాలు ఏ విధంగా ఉన్నాయి అన్న దానిపైన తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ కొద్ది రోజుల క్రితం అధ్యయనం చేసింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలలో అధికారుల బృందాలు పర్యటించి అక్కడ అమలవుతున్న విధానాలను పరిశీలించారు. ఇందిరమ్మ పథకం అమలుకు ప్రత్యేక యాప్ అర్హుల ఎంపికకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి కూడా సమర్పించారు. ఈ క్రమంలోనే అర్హుల ఎంపిక చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టిన తర్వాత అర్హులను ఎంపిక చేయాలని భావిస్తోంది. అత్యంత పారదర్శకంగా అర్హుల ఎంపిక ప్రక్రియ ఉండాలని భావిస్తున్న తెలంగాణ సర్కార్ ఈ స్కీంను అమలు చేయడం కోసం ప్రత్యేకంగా ఒక యాప్ ని కూడా అందుబాటులోకి తీసుకురావాలని ఆలోచిస్తున్నట్టు సమాచారం. తెలంగాణా ప్రజలకు మళ్ళీ శుభవార్త చెప్పేందుకు రేవంత్ సర్కార్ రెడీ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తామని చెప్పిన తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 11వ తేదీన భద్రాచలం వేదికగా ఈ స్కీంను ప్రారంభించారు . మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 22,500 కోట్ల బడ్జెట్ తో నాలుగున్నర లక్షల ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఆ ప్రక్రియలో జాప్యం జరిగింది. మళ్లీ ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రజలకు శుభవార్త చెప్పడానికి రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది.

## యాదగిరిగుట్టలో మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి పూజలు

**యాదాద్రి భువనగిరి :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు మంత్రులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అధికారులు స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ప్రజలతో పాటు దేశప్రజలపై లక్ష్మీనరసింహస్వామి దీవెనలు ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు మంత్రులు ఈ సందర్భంగా తెలిపారు. వారి వెంట ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సింగరేణి కార్మికులకు భారీ నజరానా

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాను దసరా బోనస్ గా ప్రకటించారు. సింగరేణి సంస్థ ఉద్యోగులకు బంపర్ బొనాంజా ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. దసరా సందర్భంగా గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ బోనస్ ప్రకటించింది. 2023-24 ఏడాదిలో సింగరేణికి 4,701 కోట్లు లాభం వచ్చింది. ఇందులో సింగరేణి కార్మికులకు 796 కోట్ల రూపాయలు బోనస్‌గా ప్రకటిస్తున్నట్టు చెప్పారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. సగటున ఒక్కో కార్మికుడికి 1.90లక్షలు బోనస్.. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు 5వేల రూపాయల చొప్పున ఇస్తున్నట్లు చెప్పారు భట్టి. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నామన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు శుభవార్త అందించింది. రూ.4,701 కోట్ల రూపాయల ప్రాఫిట్ ట్యాక్స్ లో రూ.796 కోట్లను సింగరేణి కార్మికులకు పంచుతున్నాం. ఒక్కొక్క సింగరేణి కార్మికుడికి 1 లక్షా 90వేలు బోనస్ ఇస్తున్నాం. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు ఇస్తాం. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం ఇదే మొదటి సారి. గత ఏడాది కంటే 20 వేలు అధికంగా బోనస్ ఇచ్చాం. సింగరేణి లాభాల్లో 33 శాతం వాటాను కార్మికులకు బోనస్ గా అందిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సైతం తమ వంతు పాత్ర పోషించారు' అని వ్యాఖ్యానించారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారు. సింగరేణి కార్మికులకు బోనస్ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చింది. దాంతో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటిస్తున్నాం. దసరా కంటే ముందుగానే సింగరేణిలో లాభాల వాటా పంచడం ద్వారా కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలనుకున్నాం. సింగరేణి సంస్థ రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాలతో పాటు ఇతర సంస్థలకు, ఇతర రాష్ట్రాలకు బొగ్గు ఎగుమతి చేస్తోంది. సింగరేణి కార్మికులు 2023-24 సంవత్సరంలో సంస్థకు మొత్తంగా రూ.4,701 కోట్ల ఆదాయం చేకూర్చారు. ఇందులో సంస్థ విస్తరణ, పెట్టుబడులకు రూ.2,289 కోట్లు కేటాయించారు. మిగిలిన మొత్తం రూ.2,412 కోట్లు కాగా, ఇందులో నుంచి మూడో వంతు రూ.796 కోట్లను కార్మికులకు దసరా బోనస్‌గా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.

## నాలుగు రోజులు భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా యాదాద్రి భువనగిరిలో 10 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయ్యింది. ఆ తర్వాత సంగారెడ్డి జిల్లా దిగ్వాల్‌లో 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## మౌనంగానే వ్యూహ రచన చేస్తున్న కేసీఆర్

-మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు దాకా? కాంగ్రెస్‌ను కడిగిపారేసే ప్రయత్నం చేస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి ఎపిసోడ్‌తో.. వ్యవహారం మరింత పీక్స్‌కు చేరింది. అంశం ఏదైనా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగడుగునా ఇరకాటంలో పెట్టేందుకు? ప్రజల ముందు దోషిగా నిలబెట్టేందుకు.. ప్రయత్నం చేస్తున్నారు హరీష్‌రావు, కేటీఆర్. వరుస ఆందోళన లతో కాంగ్రెస్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు.పెద్దసార్ స్పందించడం లేదేంటన్నదే అందరినీ తొలిచి వేస్తున్న ప్రశ్న. 14ఏళ్ల ఉద్యమాన్ని నడిపిన నాయకుడు.. 10ఏళ్ల రాష్ట్రాన్ని ఏలిన నాయకుడు.. ఇప్పుడిలా మౌనవ్రతంలోకి వెళ్లడం పార్టీవర్గాలనే కాదు, సామాన్య ప్రజలను కూడా ఆశ్చర్యపరుస్తోంది. అంశమేదైనా కేసీఆర్ అంటేనే ఫైర్? అన్నట్టుగా ఉంటుంది ఆయన వ్యవహార శైలి. కానీ, ఇప్పుడిలా కామ్‌గా ఉండిపోవడం ఆయన అభిమానులకు అస్సలు నచ్చట్లేదు. అధికారం ఉంటేనే వస్తారా? లేదంటే జనాలు అక్కర్లేదా? అనే వారూ ఉన్నారు.పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలా సీఎం రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్‌నేతలకు తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదనుకుంటున్న కేసీఆర్? ఆ బాధ్యతను కేటీఆర్, హరీష్‌లకు అప్పగించారట. అందుకే, సీఎం రేవంత్ విమర్శలు, ఆరోపణలు చేయడమే గాని, కేసీఆర్ నుంచి ఇప్పటివరకూ ఒక్క కౌంటర్ కూడా రాలేదు. ఇక, పార్టీని గాడిన పెట్టే బాధ్యతను కూడా హరీష్, కేటీఆర్‌కే వదిలేసిన కేసీఆర్? వారి సత్తాకు పరీక్ష పెడుతున్నారనే చర్చ కూడా జరుగుతోంది. అందుకే, ఎవరికివారు పోటాపోటీగా ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతూ ముందుకెళ్తున్న బావబామ్మర్దులు కేసీఆర్ టాస్క్‌ను పూర్తిచేసే పనిలోనే ఉన్నారట.అసలు, ప్రస్తుతం కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటం కూడా? కేసీఆర్ దిశానిర్దేశంలోనే జరుగుతోందట. అధినేత ఎలా చెబితే అలా ముందుకెళ్తూ? రాజకీయాల్ని వేడెక్కిస్తున్నారట బీఆర్ఎస్ నేతలు. ఈ లెక్కన లోపల ఉంటూనే ఇంత రచ్చ చేస్తున్న కేసీఆర్.. ఒకవేళ నిజంగానే బయటకు వస్తే.. కాంగ్రెస్ వాళు తట్టుకుంటారా? అనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి గులాబీశ్రేణులు. అంతేకాదు, అధినేత మౌనం వెనక పెద్ద వ్యూహం లేకపోలేదని కూడా అంచనా వేసుకుంటున్నాయి. కచ్చితంగా భారీ పొలిటికల్ స్కెచ్‌తోనే..

# పేదలకు ఉచిత వైద్య సేవలు అభినందనీయం



**-జమాతే -ఏ -ఉలేమా ప్రతినిధులను అభినందించిన ఎమ్మెల్యే**

**-మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన**

**-పేదల కోసం మరిన్ని మెడికల్ క్యాంపులు నిర్వహించాలి**

**- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూర్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి :-**

పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం కోసం జమాతే -ఏ -ఉలేమా ప్రతినిధుల బృందం ముందుకు రావడం అభినందనీయమని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజు తాండూరు పట్టణ శివారులోని వైట్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో జమాతే -ఏ -ఉలేమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం రోజు తాండూర్ పట్టణ శివారులోని వైట్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో జమియతే ఏ ఉలేమా హిందూ, వికారాబాద్ జిల్లా, ముజ్తబా హెల్పింగ్ ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జమాతే-ఏ-ఉలేమా ముజ్తబా హెల్పింగ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. మెడికల్ క్యాంపుకు వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించడం కోసం డాక్టర్ల బృందం ముందుకు రావడం గర్వకారణమన్నారు. అనంతరం మెడికల్ క్యాంపు నిర్వాహకులు మాట్లాడుతూ వైద్య శిబిరంలో రోగులకు బీపీ, షుగర్, మూత్ర పరీక్షలు , కిడ్నీ, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపుగా 1100లకు పైగా రోగులకు వైద్య సేవలు అందించామని చెప్పారు. అంతేకాకుండా అవసరమైన వారికి ఉచితంగా మందులను కూడ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్




సాయిపూర్ బాల్ రెడ్డి, నాయకులు అబ్దుల్ రావూఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్లోళ్ల నర్సింలు, కౌన్సిలర్లు, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ అక్తర్, ఆల్మాస్ ఇంటర్నేషనల్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చీఫ్ ప్రమోటర్ తాహీర్ ఖురేషీ, జమియతే ఏ ఉలేమా, ముక్తాబా హెల్పింగ్ ఫౌండేషన్ సభ్యులు, వైద్య బృందం,వాలంటీర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి

**పరిగి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

పరిగి మండలంలోని మైనార్టీ పాఠశాలను మండల విద్యాధికారి హరిచంద్ర సందర్శించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ అందరు జిపిఏ లో 10 /10 మార్కులు తెచ్చుకునే విధంగా బాగా చదివి ర్యాంకులు తెచ్చుకోవాలని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు గుర్తించి వారికి కావలసిన విద్య నైపుణ్యాలను నేర్పించి మంచి ఫలితాలను రాబట్టే విధంగా మైనార్టీ పాఠశాల ఉపాధ్యాయులకు, ప్రిన్సిపాల్ కు తెలిపారు. విద్యార్థులను ఆహారము విషయములో జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులకు మెను ప్రకారము నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు. అదేవిధంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా విద్యార్థులకు పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు సహకరించాలని, విద్యార్థులు విద్య



నభ్యసించే విషయంలో మంచి నాణ్యమైన విద్యను అందించే విధంగా చూడాలని మండల విద్యాధికారి మైనార్టీ పాఠశాలను హరిచంద్ర సూచించారు.

# నేడు కుర్వ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**-తాండూరు మండల సంఘం ప్రతినిధులకు ప్రత్యేక ఆహ్వానం**

**- జిల్లా డైరెక్టర్ వెంకటయ్య**

**తాండూర్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:-**

జిల్లా కురవ సంఘం ఆదేశాల మేరకు తాండూర్ మండల కురువ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరుగుతుందని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా డైరెక్టర్ వెంకటయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి సమావేశానికి తాండూర్ మండలంలోని అన్ని గ్రామాల కుర్వ సంఘం ప్రతినిధులు( కులస్తులు ) హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం చెంగోల్ రోడ్డు మార్గం గౌతాపూర్ గ్రామములో ఉదయం 10:30కు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కురువ సంఘం అభివృద్ధిపై ప్రణాళిక చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని



అందరు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఎస్ఐ ట్రైనింగ్ పూర్తి అయిన మంజుల రాథోడ్ ను సన్మానించిన

**-మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్**

**బషీరాబాద్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**



బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన మంజుల రాథోడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ట్రయినింగ్ పూర్తి చేసుకొని మొదటి సారి గ్రామానికి రావడం తో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ ఘనంగా శాలువా పూలమాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమము లో ఏఎంసి డైరెక్టర్ నరేష్ రాథోడ్, ఆర్ఎంపీ డాక్టర్ నర్సిములు, సంతోష్, శ్రీకాంత్ , ముకతర్, ఇషాక్, ప్రదీప్, వడ్డే జగదీశ్, అన్య, విష్ణు, బద్య,యువకులు పాల్గొన్నారు

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**-అందించిన డాక్టర్ సంపత్ కుమార్**

**బషీరాబాద్ సెప్టెంబర్22 ప్రజా జ్యోతి**



బషీరాబాద్ మండలం కొర్విచెడ్ (గని) గ్రామానికి చెందిన పిట్ల శాబమ్మ మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని మాజీ ఎంపిటిసి వడ్డే శ్రీనివాస్ తాండూర్ బాలాజీ నర్సింగ్ హోమ్అధినేత డాక్టర్ సంపత్ కుమార్ కు తెలపడం జరిగింది వారు వెంటనే కొర్విచెడ్ మాజీ ఎంపిటీసీ వడ్డే శ్రీనివాస్ కు అంత్యక్రియలకు 3000 రూపాయలు అందజేయాలని తెలిపారు, వడ్డే శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు 3000 రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబన్న, కోటప్ప, తిరుపతి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వేసవి కాలంలో ఈదురు గాలుల వర్షానికి పడిపోయిన తెలంగాణ క్రీడా ప్రాంగణం గేట్

**-నేటికీ గేట్ ను నిర్మించలేక వదిలేసిన అధికారులు**

**నవాబుపేట్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**



నవాబుపేట్ మండల పరిధిలోని నారే గూడా గ్రామపంచాయతీకి చెందిన తెలంగాణ క్రీడా ప్రాంగణం యొక్క గేట్ జూన్ మాసంలో ఈదురు గాలులకు పడిపోయిన గేటు నేటికీ పునర్ నిర్మించలేకపోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి దూరంగా ఉన్న తెలంగాణ క్రీడా ప్రాంగణం యొక్క గేట్ ఈదురు గలులతో కూడిన వర్షానికి జూన్ మాసంలో పడిపోయిన పట్టించుకునే నాధుడు లేదు అన్నారు. సుమారు మూడు నెలలు కావస్తున్న గేటు నిర్మించడంలో అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. సరిగ్గా నిర్మించకపోవడంతో ఈదురు గాలులకే పడిపోయిన గేటు నేటి వరకు ఆ స్థలంలో గేటు నిర్మించకపోవడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తెలంగాణ క్రీడా ప్రాంగణం గేటును ఆ యొక్క స్థలమందు నిర్మించాలని కోరారు.

# నంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా

**- ధారూర్ ఎస్ఐ పి, వేణుగోపాల్ గౌడ్.**



**ధారూర్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

ధారూర్ పోలీసు వారి ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం మండల కేంద్రంలో వాహనాల తనిఖీల్లో భాగంగా నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలకు జరిమానా వేసి వాహనదారులతో కొత్తగా నెంబర్ ప్లేట్లను అమర్చుకొనేల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ పి, వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతు...మండల ప్రజలకు చేయు సూచన ఏమనగా నెంబర్ ప్లేట్ లేకుండా లేదా కావాలనే చెరిపివేసి వాహనాలు నడపకూడదని తప్పకుండా నంబర్ ప్లేట్ లను మార్చుకోవాలని లేనియెడల తదుపరి చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 1267 జీఓ ను సవరించాలి

**-జిల్లా పిఆర్ టియుటిఎస్ ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ**

**మెదక్ (ప్రజాజ్యోతి )**



ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధన 1267 మెమో విద్య శాఖ 20 సెప్టెంబర్ 2024 రోజున వెలువడిన జీవో ను వెంటనే సవరించంచాలని మెదక్ జిల్లా పిఆర్ టియుటిఎస్ ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో అయన మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులను కోరారు. వర్క్ అడ్జస్మెంట్ చేసినట్లయితే పాఠశాలల్లో నమోదు తగ్గే అవకాశం . ఉందన్నారు. సమీప భవిష్యత్తులో పాఠశాలలు మూతపడే పరిస్థితి ఉందని రాబోయే రోజులలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టే అవకాశం ఉండదని ఆయన అన్నారు. వర్క్ అడ్జస్మెంట్ పేరుతో ప్రాథమిక పాఠశాలల విద్యార్థులలో విద్యాభ్యాసం పూర్తిగా కుంటుపడే అవకాశం ఉన్నదని మరియు 1 నుండి 10 విద్యార్థుల వరకు ఏకోపాధ్యాయుడు పాఠశాలను నడిపించడం సాధ్యం కాదని , ఇందులో ఏ శాస్త్రీయత ఉన్నదని ప్రశ్నించారు . ఇలా అయితే విద్యార్థులలో సామర్థ్యాల అభివృద్ధి కుంటు పడే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాల సజావుగా పనిచేయాలంటే తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని కాబట్టి ఇచ్చినటువంటి మేమో నం .1267 ను వెంటనే సవరించాలని ఆయన కోరారు. 60 పైన ఉన్నటువంటి ప్రతి పాఠశాలలో పీఎస్ హెచ్ ఎం తరగతికి ఒక ఉపాధ్యాయుడిని తప్పనిసరిగా నియామకం చేయాలని మరియు వర్క్ అడ్జస్ట్ పై విడుదల చేసిన జీవో నిరుద్యోగ యువత కూడా తీవ్ర అన్యాయం చేసే అవకాశం కూడా ఉందన్నారు. కాబట్టి వెంటనే జీవో ను సవరించి ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధన సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# దామగుండం ను కాపాడుకుందాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం





**- ప్రకృతి ప్రేమికులు, జర్నలిస్టులు వివిధ సంఘాలు ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో నిరసనలు**

**- పాల్గొన్న పరిగి మాజీ మహేష్ రెడ్డి**

**పరిగి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని కొండల మధ్య ఉన్న దామగుండం అటవీ భూములను రాడార్ స్టేషన్ కోసం భారత నావికాదళానికి కేటాయించడాన్ని నిరసిస్తూ ఆదివారం దామగుండం ను రక్షించాలని హైదరాబాదులో ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో ప్రకృతి ప్రేమికులు జర్నలిస్టులు వివిధ సంఘాల వారు నిర్వహిస్తున్న ధర్నాలో ప్రొఫెసర్, మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్ తో కలిసి పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొని మద్దతు తమ తెలిపారు. ఈ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ ప్రారంభిస్తే, వికారాబాద్ అడవుల్లో సహజ వనరులు కోల్పోవడం, ఆహ్లాదకర వాతావరణం కోల్పోవడం, వన్యప్రాణుల మనుగడకు ముప్పు కలగడం వంటి సమస్యలు ఏర్పడుతాయాని గ్రహించిన మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం 3000 ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడానికి 10 సంవత్సరాలు నిరాకరించిందని గుర్తు చేసారు. దామగుండంలో ఏర్పాటు అవుతున్న నేవీ రాడార్ వల్ల కోల్పోతున్న 12 లక్షల ఔషధ మొక్కలు చెట్లు 3000 ఎకరాల అటవీ ప్రాంతాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మండలం అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకుల ప్రవీణ్ కుమార్ రెడ్డి, జాక్ రవి కుమార్, సునంద బుగ్గన యాదవ్, రామన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా మాజీమంత్రి హరీష్ రావును కలసిన

**-బషీరాబాద్ మండల బీసీ సంఘం అధ్యక్షుడు తలారి నరేందర్**

**బషీరాబాద్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి**



తెలంగాణ మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ప్రస్తుత శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బషీరాబాద్ మండల బీసీ సంఘం అధ్యక్షుడు తలారి నరేందర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు జనాభా ప్రాతిపదికంగా బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని భరోసా కల్పించారు. ఇచ్చిన వాగ్దానం ప్రకారమే బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమం చేయడానికి బీసీ సామాజిక వర్గం ముందుంటుందని మాజీ మంత్రికి తెలపడం జరిగింది. బీసీ సామాజిక వర్గం మొత్తం ఏకధాటిపై రావాలని మాజీ మంత్రి హరీష్ రావు సూచించారు.. అదేవిధంగా రానున్న రోజుల్లో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు అధ్యక్షతన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో నిక్కాసైన బిఆర్ఎస్ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో తలారి పోచప్ప, చెరుకు మహేష్ కుమార్, నారాయణపూర్ గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**-గతంలో కంటే అత్యధికంగా సభ్యత్వ నమోదు**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్.**

**తాండూర్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:-**



తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వ నమోదు గతంలో కంటే అత్యధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుందని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్ పేర్కొన్నారు . ఆదివారం రోజు పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి సభ్యత్వం పొందెందుకు దేశంలోనీ ప్రతి పౌరుడు పొందవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు దేశంలోని ప్రతి కుటుంబానికి అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తాండూర్ నియోజకవర్గం నుంచి అత్యధికంగా సభ్యత్వ నమోదు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, పార్టీ అధ్యక్షుడు సందీప్ కుమార్, శంకర్ జి, రవీందర్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న ఎస్సి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి







**-ప్రైవేటు రంగాల్లో దళితులకు రిజర్వేషన్ అమలు చేసి,**
**-ఎస్సి ఇండస్ట్రీస్ సబ్సిడీ నిధులు విడుదల చేసి అంబేద్కర్ అభయ హస్తం 12లక్షలు పథకాన్ని ప్రారంభించాలి.**
**-DHPS జిల్లా అధ్యక్షులు గణపతి**

సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి:-

దళిత హక్కుల పోరాట సమితి సమావేశం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గణపతి గారు హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా SC సబ్ ప్లాన్ చట్టం అమలతో పాటు మరియు రాష్ట్ర అసెంబ్లీలో జనాభా ఆధారంగా బడ్జెట్ ను కేటాయింపు చేయాలని, ప్రైవేటు రంగాల్లో దళితులకు రిజర్వేషన్ అమలు చేసి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా ఎస్సీ ఇండస్ట్రీ సబ్సిడీ నిధులను విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు సబ్సిడీ నిధులను విడుదల చేయాలని, నూతనంగా ఎస్సీ కార్పొరేషన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులపై దౌర్జన్యాలు మరియు అంటరానితనాన్ని తక్షణమే నిలిపివేయాలని, భారత రాజ్యాంగం ప్రకారం దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను కల్పించాలని, దళితులకు విద్యా హక్కు భూమి హక్కు మరియు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సాధారణ జనాభాగణతో పాటు సామాజిక,ఆర్థిక కులగణన నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన అంబేద్కర్ అభయ హస్తం ప్రారంభించి దళితుల అభ్యున్నతి కోసం పాటు పడాలని డిమాండ్ చేశారు.మాట్లాడుతూ రాష్ట్రంలో అనేకమంది దళితుల పైన దాడులు జరుగుతున్నాయని మతోన్మాద శక్తులను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి డీహెచ్పీఎస్ కార్యకర్తపై ఉందని రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాలో దళిత హక్కుల పోరాట సమితి ని బలోపేతం చేయాలని సమావేశంలోని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ రాము సతీష్ ఆనందం తదితరులు పాల్గొన్నారు

# చేగుంటలో ఘనంగా నల్ల పోచమ్మ బోనాల జాతర





చేగుంట( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 22

మెదక్ జిల్లా, చేగుంట మండల పట్టణ కేంద్రంలో శ్రీ నల్ల పోచమ్మ బోనాల జాతర ప్రతి సంవత్సరం మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడుతుంది. అలాగే ఈ సంవత్సరం కూడా శ్రీ నల్ల పోచమ్మ జాతర ఎంతో భక్తిశ్రద్ధలతో చేగుంట మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ప్రతి ఇంటి నుండి ఆడపడుచులు, భక్తులు పిల్లలు పెద్దలు అందరూ కలిసి బోనాలు తీసుకొని అమ్మవారి సన్నిధికి భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో అమ్మవారికి సమర్పించుకుని, దర్శించుకుని అమ్మవారి దీవెనలు పొందుతారు. స్టాలిన్ నర్సింలు మాట్లాడుతూ మేము ప్రతి సంవత్సరం శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి బోనాల జాతర ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటాము, అలాగే అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ మాపై ఉంటాయని చెప్పారు. అలాగే గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్నే రాములు, కర్నే నర్సింలు, సిరిగోజి దుర్గయ్య సిరిగోజి రమేష్, సిరిగోజి రవి, సిరిగోజి సత్యనారాయణ, సిరిగోజి నర్సింలు, మాల సంక్షేమ సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వినాయకుడి శోభాయాత్ర లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన

**-నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,**
**-మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అంజనేయులు గౌడ్,**

శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్22



శివ్వంపేట్ మండలం గోమారం,లచ్చిరెడ్డి గూడెం గ్రామాలలో గణేష్ నిమజ్జనం సందర్భంగా గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,వారి వెంట టిపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి,సుహాసిని రెడ్డి,కరుణాకర్ రెడ్డి,మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త,నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేష్,గంగాధర్,వెంకట్రామిరెడ్డి,గోమారం వెంకట్ రెడ్డి, పులి మామిడి నవీన్ గుప్త,సుధీర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## గెజిటెడ్ హెడ్మాస్టర్ విశ్వనాథం కన్నుమూత



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):

మండల పరిధిలోని కుసంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా సేవలందిస్తున్న విశ్వనాథం కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురికావడంతో కుటుంబికులు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు.ఆరోగ్యం విషమించడంతో ఆదివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈయన స్వస్థలం జోగిపేట ఈయన మండల నోడల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా పిఆర్టియు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలందిచారు. ఈనెలలో ఈయన ఉపాధ్యాయ పదవి విరమణ ఉండేది. ఇన్ని రోజులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉద్యోగ విరమణ కాకముందే విధి ఆయనను కాటేసింది. విశ్వనాథం సార్ మరణించడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

## బాధ్యత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి




కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 22

కౌడి పల్లి మండలం ముట్రాజ్ పల్లి గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్ కుమార్ మామయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయాన్ని తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆదివారం రోజున వారిని పరామర్శించారు వీరితోపాటు నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయువుద్దీన్ నాగ్సున్ పల్లి మాజీ సర్పంచ్ ఎల్లం కొల్చారం జెడ్పిటిసి సంతోష్ రంగాపేట్ మాజీసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు

## శ్రీ సహకార ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు

శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్22



శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారు ప్రాంతంలో వెలిసిన శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయం యొక్క హుండీ లెక్కింపు మంగళవారంరోజున జరుగుతుందని,ఆలయ ఫౌండర్,చైర్మన్,ఆంజనేయ శర్మ,ఈ ఓ,,,,, ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో తెలిపారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్22**

శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ అజీజ్, ఉపాధ్యక్షులుగా బాసంపల్లి నరసింహులు గౌడ్,ప్రధాన కార్యదర్శి గోవింద్ చారి,ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,శివంపేట మాజీ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేశం,అంజి రెడ్డి,మండల కేంద్రమైన శివ్వంపేటలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలోబాలునాయక్,ఆనంద్రాజపేట,నాగేష్,శ్రీకాంత్,సత్యనారాయణ గౌడ్,ప్రజా ప్రతినిధులు కాముని నాగేష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్22**

శివ్వంపేట మండల పరిధిలోని దంతాలపల్లి గ్రామానికి చెందిన కొంతమంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఆదివారం నాడు శివ్వంపేట పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి సమక్షంలో నర్సాపూర్ నియోజకవర్గం ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి.మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్.ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి.మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా.ప్రముఖ సంఘ సేవకులలు బండారి గంగాధర్.గ్రామ అధ్యక్షుడు లింగం. దంతనపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతి పొందిన గద్వాల్ అక్షర స్కూల్ విద్యార్థి



**గద్వాల్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 22:**

జోగులాంబ గద్వాల్ జిల్లాలో అక్షర స్కూల్ విద్యార్థి శనివారం రోజున శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ప్రజ్ఞా వికాస్ ద్వార ఉచిత వ్యాసరచన మరియు చిత్ర లేఖన పోటీలు,ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు తెలుగు మరియు ఆంగ్లం భాషల లో విద్యా శాఖ,పాఠశాల కమిషనర్ మరియు డైరెక్టర్ అనుమతితో గద్వాల అక్షర స్కూల్ పాఠశాల నుండి సెలెక్ట్ అయిన విద్యార్థులకు 2 మరియు ఆగస్ట్3 తేదీల లో,జిల్లా పరిధిలో పోటీ పరీక్ష లో ఆగస్టు 7 న మొదటి బహుమతి 6000 వేలు,రెండవ బహుమతి 3000 వేలు, ఈ జిల్లా లెవెల్ లో సెలెక్ట్ అయిన విద్యార్థులకు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ముంచితల్, ఆగస్ట్ 7 న రాష్ట్ర పోటీ జిల్లా పరీక్ష పోటీలలో సెలెక్ట్ అయిన ఇద్దరు విద్యార్థులకు.రాష్ట్ర లెవల్ లో మొదటి మరియు రెండవ బహుమతి సాధించిన,శంకర్ గౌడ్ 10వ తరగతి విద్యార్థి,వారికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా 10,000 వేలు మరియు 5000 వేలు ఇవ్వడం జరిగింది.బహుమతి పొందిన సందర్భంగా గద్వాల అక్షర స్కూల్ పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు శంకర్ గౌడ్ విద్యార్థిని అభినందించడం జరిగింది.స్కూల్ కరస్పాండెంట్,శ్రీధర్ మరియు ప్రిన్సిపాల్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి మా విద్యార్థి శంకర్ గౌడ్ సాధించడంతో ఎంతో గర్వకారంగా సంతోషంగా ఉందని. ఇంకా ఇలాంటి అనేక విద్యార్థులను కూడా రాష్ట్రస్థాయిలో పోటీ పడడానికి అనేక విద్యార్థులను తయారు చేస్తామని మాట్లాడడం జరిగింది.



# సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ భూమి పూజ



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్22:**

నారాయణ పేట జిల్లా మద్దూర్ మండలం పల్లెగడ్డ తండ గ్రామంలో ఆదివారం రోజు ప్రపంచ బంజారాల గురువు సద్గురువు సేవాలాల్ మహారాజ్ మ్యారామ భవానీ ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి.ముఖ్యఅతిథిగా హాజరైన లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుల డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ఉమ్మడి మహబూబ్ నగర్ నారాయణ పేట జిల్లా ఐక్యవేదిక జిల్లా సమన్వయ కర్త ముడావత్ మేఘనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బంజారాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్ ఆలయ భూమి పూజ చేసిన అనంతరం మాట్లాడుతూ ఎంతో విశిష్టమైన చరిత్ర కలిగిన బంజారా (లంబాడీల) కనుమరుగవుతున్న సంస్కృతి సాంప్రదాయాలు, భాష,వేషధారణ, ఆచార వ్యవహారాల పరిరక్షణలో బాగంగా ప్రభుత్వాలు ప్రత్యేక చోరవ తీసుకోవాలన్నారు.తెలంగాణలో 60 లక్షల లంబాడీ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలన్నారు,బంజారా మ్యూజియం ఏర్పాటుతో పాటు జీవిత చరిత్రను పాఠ్యాంశంలో పొందుపర్చాలన్నారు, ప్రతీ తండాల్లో భవానీ సేవాలాల్ మహారాజ్ ఆలయాల నిర్మాణానికి నిధులు కేటాయించి,ఇప్పటికే ఉన్న ఆలయాల్లో ధూప దీప నైవేద్య కార్యనిర్వాహణ చేస్తున్న లంబాడ/ బంజారా భావోజీలకు గౌరవ వేతనం ఇచ్చి ప్రత్యేక ప్రోత్సాహకం ఇవ్వాలన్నారు.బంజారాల తీజ్ ఉత్సవాలకు ప్రత్యేక నిధుల కేటాయింపుతో పాటు బంజారాల లంబాడ అద్దాల వేషధారణ ప్రతీ ఇంటికి ప్రభుత్వమే పంపిణీ చేయాలన్నారు.ఏంతో విశిష్టత కలిగి కనుమరుగవుతున్న బంజారాల లంబాడ భాషను గుర్తించి రాజ్యాంగంలో 8వ షెడ్యూల్ లో చేర్చాలి,అమాయక బంజారా లంబాడ గిరిజనులుపై జరుగుతున్న ఆత్యచారాలను నివారించుటకు రాష్ట్రంలో ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఎర్పాటుకు కృషీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ రాష్ట్ర కన్వీనర్ ముడావత్ శంకర్ నాయక్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్ నాయక్ గద్వాల్ జోనల్ సమన్వయకర్త మూడవత్ బద్రులాల్,సూర్యాపేట జిల్లా సెక్రటరీ సంజీవ్ పవార్, నారాయణ పేట జిల్లా అల్ ఇండియా బంజారా సేవాసంఘ్ అధ్యక్షులు అనీల్ నాయక్ మహబూబ్నగర్ జిల్లా సమన్వయకర్త కర్ర రామదాసు నాయక్ మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్ నాయక్ నారాయణపేట జిల్లా సెక్రటరీ శ్రీను నాయక్ ఖేతా మాజీ సర్పంచ్ పల్లే గడ్డ తండా కిష్ట్యా నాయక్ రాజు నాయక్ లక్ష్మణ్ నాయక్,దేవ్ సింగ్ రవిందర్ లక్ష్మణ్ తండా నాయకులు ప్రజలు సంఘాల నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ట్రాఫిక్ పోలీసులు.**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 22:**

ఆదివారం రోజు సాయంత్రం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు,వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు సంతోష్,నరేష్ లు మాట్లాడుతూ... ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని,జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు.వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్,సీట్ బెల్ట్



ధరించవలెను.వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు.టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు.ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు.ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి.డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు.రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు సంతోష్,నరేష్,ఎచ్ జి ఆంజనేయులు వాహనదారులు,ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం



**-సిపిఐ ఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ**

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

నగరకర్నూల్ జిల్లా అచ్చంపేట. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సి పి ఐ ఎం ఆధ్వర్యంలో సంస్మరణ సభకు వచ్చిన నాయకులు కామ్రేడ్ సీతారాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ తెలంగాణ భవనంలో జరిగింది ఈ సభకు అధ్యక్షులుగా కామ్రేడ్ దేస్య నాయక్ వ్యవహరించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ మాట్లాడారు ప్రస్తుతమున్న పరిస్థితులలో భారత రాజకీయాలలో కామ్రేడ్ సీతారాం ఏచూరి లేని లోటు స్పష్టంగా కనబడుతుంది అన్నారు సీతారాం ఏచూరి బ్రాహ్మణ కులంలో పుట్టి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు లో పని చేయడం గొప్ప విషయమని కొనియాడినారు సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే గొప్ప నాయకత్వం లక్షణాలు ఉన్నటువంటి నాయకుడు అన్నారు 1975 ఎమర్జెన్సీ కాలంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా ఉన్నటువంటి సీతారాం ఏ చూరి ఢిల్లీ లోని జేఎన్యు యూనివర్సిటీ కి ఛాన్సర్గా ఉన్నటువంటి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీతో రాజీనామా చేయించడం అనేది గొప్ప విషయమని కొనియాడినారు సీతారాం ఏచూరి మరణ వార్త తెలిసిన సందర్భంగా ప్రపంచ దేశాల కమ్యూనిస్టు నాయకులు ఢిల్లీకి వచ్చిసీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పించినారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అటవీ ఆకుల చట్టం గృహ హింస చట్టాలకు రూపకల్పన చేసినటువంటి గొప్ప నాయకుడని అన్నారు గత పార్లమెంటు ఎన్నికలలో మతోన్మాద బిజెపి పార్టీని ఓడించడానికి ఇండియా కూటమిని ఏర్పాటు చేసిన దాంట్లో గొప్ప పాత్ర పోషించాడని అన్నారు ప్రాంతీయ పార్టీలను కూడా ఒక తాటిపైకి తీసుకొని వచ్చి ఇండియా కూటమిని ఏర్పాటు చేయడం అంటే చాలా గొప్ప విషయమని అన్నారు దేశంలో ఉన్నటువంటి అన్ని పార్టీల నాయకులు సీతారాం ఏచూరి కి నివాళులు అర్పించినారు బిజెపి ప్రభుత్వం జెమిలి ఎన్నికల విధానాన్ని తీసుకురావడం ప్రస్తుతము సీతారాం ఏచురి లేకపోవడం అనేది లోటు అన్నారు సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకపోవడం అంటే మన ఉద్యమాలను దేశవ్యాప్తంగా విస్తరించ చేయడమే అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పర్వతాలు కార్యదర్శివర్గ సభ్యులు గీతమ్మ ఆర్ శ్రీనివాసులు సి ఆంజనేయులు బి ఆంజనేయులు మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ బల్మూరు మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్ ఉప్పునుంతల మండల కార్యదర్శి చింతల నాగరాజు ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు తిరుమల గోపాల్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ నిర్మల సైదమ్మ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోడేరు నరసింహ ఎం శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివ వర్మ ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు పాండు నాయక్ కామ్రేడ్ రామచంద్ర రెడ్డి కుమారుడు మణిపాల్ రెడ్డి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**- తాజా మాజీ సర్పంచ్ చీర యాదమ్మ**

**-ఎమ్మెల్యే మల్రెడ్డితో శరవేగంగా నియోజకవర్గ అభివృద్ధి**

**- మంత్రి పదవి ఇవ్వడంతో మరింత గణనీయమైన అభివృద్ధి**



**యాచారం, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డితోనే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్న ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని మల్కీజుగూడ తాజా మాజీ సర్పంచ్ చీర యాదమ్మ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలుపొందిన నుంచి నియోజకవర్గం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నియోజకవర్గంలో విస్తృతంగా కార్యక్రమాలను చేపడుతూ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలతో పాటు అనేక ఇతర సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేసేలా, ప్రజలు పథకాల లబ్ధి పొందేలా నాయకులు, కార్యకర్తల ద్వారా విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఓవైపు నాయకులకు, కార్యకర్తలకు, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూనే మరోవైపు నిత్యం ప్రజా సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించడంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత గణనీయమైన అభివృద్ధిని సాధిస్తుందన్నారు. అధిష్టానం స్పందించి ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

# నూతన శివాలయ నిర్మాణానికి విరాళం

**-అందజేసిన మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్**



**పటాన్ చెరు/సెప్టెంబర్22 (ప్రజాజ్యోతి)**

జిన్నారం గ్రామ శివారు లో నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయం నిర్మాణానికి మాదారం మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ రెండు లక్షల రూపాయలను విరాళంగా శివాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతూ హిందూ ధార్మికత ను పెంపొందించే విధంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్క శ్రీకాంత్,పనిభూషణ్, బండి మహేందర్ గౌడ్, మంద రమేష్, రాజేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి,లక్ష్మణ్, గణేష్, భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# లక్ష్యాన్ని అధిగమించేలా సభ్యత్వ నమోదును నిర్వహించాలి

**– మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్**



**యాచారం, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

బిజెపి పార్టీని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలదేనని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో యాచారం మండల కేంద్రంలో నిర్వహించిన సభ్యత్వ నమోదును బూర నర్సయ్య గౌడ్ పాల్గొని ప్రారంభించారు. పలువురు సభ్యత్వాలు పొందిన వారికి ఆయన సభ్యత్వ నమోదులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలతో మమకమవుతూనే ప్రజల్లో జోష్ నింపుతూనే నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదును నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే బీజేపీ పార్టీకి ఇప్పటికే గణనీయమైన సభ్యత్వ నమోదును కలిగి ఉందన్నారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూనే లక్ష్యాన్ని అధిగమించేలా సభ్యత్వ నమోదును నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బూత్ స్థాయి కార్యకర్తలు కష్టపడి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, గోగికార్ రమేష్, శ్రీనివాస్ గుప్త, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, దొంతగోని నరేందర్ గౌడ్, మేకం ఐలేష్ ఉపాధ్యక్షులు పత్తి రాజు తదితరులు ఉన్నారు.

# విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్ గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

**–అంగరంగ వైభవంగా నిమజ్జనానికి తరలిన గణేష్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి నియోజక వర్గంలోని కూకట్ పల్లి గ్రామంలో రామాలయం యూత్ అసోసియేషన్, కూకట్ పల్లి కుమ్మరి బస్తీలోని గజానంద్ యూత్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు వేలాది మంది నృత్యాల మధ్య నిమర్జనానికి బయలుదేరుచున్న సందర్భంగా వినాయకునికి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు ముఖ్య అతిధులుగా పాల్గొని విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

అదివారం సాయంత్రం నారాయణపేట ఎక్స్ రోడ్డు వద్ద ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ప్రధాన రహదారిపై వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని వాహన డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ బ్రీత్ అనలైజర్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని,కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. వాహనదాలకు సూచించారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. అవి. 1)డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. 2)వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. 3) వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదు. 4)టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. 5)ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. 6)డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. 7)రేస్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేష్, హెూంగార్డు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా రాకతో ఉలిక్కిపడ్డ అమీన్ పూర్





**-కిష్టారెడ్డిపేట 164 సర్వే నెంబర్ లో మూడు బహుళ అంతస్తుల నిర్మాణాలు నేలమట్టం.**

**-పటేల్ గూడా సర్వేనెంబర్ 12 లో 24 విల్లాలు కూల్చివేత.**

**-బారీ బందోబస్తు మధ్య అక్రమాలు కూల్చి వేసినా హైడ్రా అధికారులు.**

**-కాయకష్టం చేసి ఇళ్లను కొనుగోలు చేసినం మాకు న్యాయం చేయండి నిర్వాసితులు.**

**పటాన్ చెరు/సెప్టెంబర్22 (ప్రజాజ్యోతి)**

గత కొన్ని రోజుల నుండి కూల్చివేతల ను ఆపేసిన హైడ్రా(%ఎఎంతీఖ%) తాజాగా మరోసారి దూకుడు పెంచింది అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించింది, సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డి పేట.రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 164 ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఐదు అంతస్తుల మూడు భవనాలపై ఆదివారం తెల్లవారుజామునే హైడ్రా బుల్డోజర్ లు విరుచుకుపడ్డాయి. సుమారు ఎకరం ప్రభుత్వ భూమి కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను గంటల వ్యవధిలో బాహుబలి బుల్డోజర్ నేలమట్టం చేశాయి, ఈ భవనంలో పిల్లల ఆసుపత్రి ని ఏర్పాటు చేసి నడుపుతున్నారు,అయినప్పటికీ అధికారులు ఎక్కడకు కూడా ఉపేక్షించకుండా సామగ్రిని ఇతర ప్రాంతాలకు తరలించి కూల్చివేతల ను ప్రారంభించారు. పటేల్ గూడ సర్వే 12 లో కూడా.... పటేల్ గూడ సర్వే నెంబర్ 12 లో ప్రభుత్వ భూమిలో నిర్మించిన 24 విల్లాలను అక్రమంగా నిర్మించినవిగా అధికారులు గుర్తించారు. శనివారం రాత్రి వారికి నోటీసులు జారీ చేసి ఆదివారం ఉదయం కూల్చివేతలు ప్రారంభించారు, ఒక్కసారిగా మూడు బుల్డోజర్లతో అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపాడంతో గృహాల్లా లో నివాసముంటున్న ప్రజలు అయోమయానికి గురయ్యారు. స్థానిక నేతలు చుట్టుపక్కల ప్రజలు అక్కడికి చేరుకునే లోపే ఐదు అక్రమ విల్లాలను అప్పటికే అధికారులు నేలమట్టం చేశారు.స్థానిక నాయకులు అధికారులతో వాగ్వివాదానికి దిగిన వారు ఎక్కడ ఉపేక్షించకుండా భారీ బందోబస్తు మధ్యన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. సామాన్లు సర్దుకుని సమయం ఇవ్వలేదు మేము ఇంట్లో ఉన్న సామాన్లను సర్దుకునే సమయాన్ని కూడా అధికారులు మాకు ఇవ్వలేదని కాలనీవాసులు వాపోయారు. కట్టు బట్టలతో మమ్మల్ని నిర్వాసితులుగా చేసి బయటకు పంపారని వారు ఆపోయారు. గత మూడు సంవత్సరాల క్రితమే మేము అన్ని అనుమతులు ఉన్న ఇళ్లను కొనుగోలు చేశామని మా గృహాలకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని అయినప్పటికీ అధికారులు కక్ష సాధింపుగా మా విల్లాలను కూల్చివేశారని గృహ యజమానులు వాపోయారు. ప్రభుత్వ భూమి అయితే విద్యుత్ అనుమతులు, త్రాగునీరు అనుమతులు, పంచాయతీ అనుమతులు, ఎలా మంజూరు చేస్తారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ గృహాలపై బ్యాంకులు కూడా ఋణాలను మంజూరు చేశాయని వాపోయ్యారు. కన్నీరు మున్నిరైన పేద ప్రజలు. తెల్లవారకముందే మా బతుకులు తెల్లారిపోయాయని.కాయ కష్టం చేసి గృహాలను కొనుగోలు చేసిన యజమానులు మీడియాతోని వాపోయారు, సొంత ఊర్లో ఉన్న భూముల ను అమ్ముకొని ఇక్కడ ఇళ్ళను కొనుగోలు చేశామని ఇప్పుడు అది కూడా అధికారులు కూల్చేవేయడంతో మాకు మిగిలింది చావేనని వారు కన్నీరు మున్నీరయ్యారు, కనీసం ఇంట్లో ఉన్న వస్తువుల ను సర్దుకునే సమయాన్ని కూడా ఇవ్వలేదని పిల్లలు చదువుకునే పుస్తకాలతో సహా అందులోనే నేలమట్టం అయ్యాయని వారు దుఃఖ సముద్రులు అయ్యారు. తెలంగాణలో పేదలకు గృహాలు నిర్మిస్తానని చెప్పిన సీఎం ఇప్పుడు మా పేద బతుకుల గృహాలను ఎందుకు కూలుస్తున్నాడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పిడిఎస్ యు అర్థ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

**-50 ఏళ్లలో విద్యార్థి సమస్యలపై ఎనలేని పోరాటం చేసిన పిడిఎస్ యు**

**-ఏ సంఘానికి లేని త్యాగాల చరిత్ర పిడిఎస్ యు విద్యార్థి సంఘానిధి**

**-పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజేష్.**

**చేవెళ్ల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 23 వరకు జరిగే పీడీఎస్ యు అర్ధ శతాబ్ది ఉత్సవాలని విజయవంతం చేయాలని. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాజేష్ పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో బీసీ హాస్టల్ ముందు పిడిఎస్ యు అర్ధ శతాబ్ది ఉత్సవ సభ వాల్ పోస్టర్స్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...50 ఏళ్ల పిడిఎస్ యు విప్లవ ప్రస్థానంలో అనేకమంది విద్యార్థి రత్నాలు బిగి పిడికిలి జెండా కోసం తమ ప్రాణాలు తృణ పాయం చేశారని కామ్రేడ్ జార్జి రెడ్డి మతోన్మాద కత్తిపోట్లకి ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో నేల కొరిగాడని కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ , శ్రీపాద శ్రీహరి నాటి ఎమర్జెన్సీ చీకట్లో నాటి నియంతృత్వ పాలకుల తుపాకి తూటాలకు తమ ప్రాణాలని అర్పించారని కోలా శంకర్, చేరాలు, రంగవల్లి స్నేహాలత, మారోజు వీరన్న మధుసూదన్, రాజు యాదవ్ , యానాల వీరారెడ్డి, రమణయ్య, సాంబన్న, లాంటి ఎందరో వీరులు తమ విలువైన ప్రాణాలని ప్రగతిశీల




విద్యార్థి ఉద్యమానికి ఇచ్చి సంస్థని సమున్నతంగా నిలబెట్టారని అన్నారు. ఏ విద్యార్థి సంఘం కి లేని త్యాగాల చరిత్ర పీడీఎస్ యు సంస్థకి ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి విద్యా కార్పొరేటికరణకి వ్యతిరేకంగా , కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్నీ రద్దు కోసం పిడిఎస్ యు అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తోంది అని పిడిఎస్ యు పోరాట స్ఫూర్తిని వివరిస్తూ అమరవీరుల ఆశయాలని ఎత్తిపడుతూ సంస్థ ఆవిర్భవించి 50 ఏండ్లు అయిన సందర్భంగా విద్యార్థి విద్యార్ధినిలు అధిక సంఖ్యలో పాల్గొని సభలు సమావేశాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు డివిజన్ అధ్యక్షుడు కొజ్జంకి జైపాల్, డివిజన్ సహాయ కార్యదర్శి పంబాలి ప్రభాస్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహ్ అలేహివ సల్లాం జన్మదిన వేడుకలు



**-సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కూకట్ పల్లి నియోజకవర్గ ముస్లిం యూత్...**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహ్ అలేహివ సల్లాం జన్మదిన వేడుకలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. ఆదివారం కేపీహెచ్బీ టెంపుల్ బస్ స్టాప్ లో కూకట్ పల్లి నియోజకవర్గ ముస్లిం యూత్ మహమ్మద్ మగ్దుమ ఆధ్వర్యంలో ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహ్ అలేహివ సల్లాం జన్మదినం సందర్భంగా సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ "మిలాద్-ఉన్- నబీ" శు



భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రేమ, సోదరభావం, ధర్మ చింతన ప్రతి మానవుడిలో ఉండాలని సూచించిన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకుంటూ సర్వమానవ సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహ్మద్ ప్రవక్త బోధనలతో స్ఫూర్తి పొందాలన్నారు.

---

# ఉజ్వలభవిష్యత్తు కై అవగాహన సదస్సు నిర్వహించిన నారాయణ విద్యాసంస్థలు

**-విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన స్థాయిలో స్థిరపడి సఫలీకృతం కావాలి**

**-విద్యార్థిని, విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి**

**-నారాయణ స్కూల్స్ సీవో విజయ్ టెక్కి....**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** విద్యార్థినీ విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడే చదివితే ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నారాయణ స్కూల్స్ విజయ్ టెక్కి అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎలా స్థిరపడాలి అని సతమతమవుతూ, సందిగ్ధంలో జీవిస్తున్న 10వ తరగతి విద్యార్థులకు, కూకట్ పల్లి నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం, కూకట్ పల్లి జోన్ ఏజీఎం వేణు గోపాల్ రావు ఆధ్వర్యంలో ఒక అవగాహన సదస్సును ఆదివారం కెపిహెచ్బి లోని వైష్ణవి గ్రాండ్ లో నిర్వహించారు. ఏది సులభం, ఏది కష్టతరం? జీవితంలో ఎప్పుడు ఉన్నతమైన స్థాయిలో స్థిరపడి, సఫలీకృతం అవ్వగలము అనే అంశాల గురించి చాలా స్పష్టంగా వివరించారు. అనంతరం ఏజీఎం వేణుగోపాల్



మాట్లాడుతూ, "విద్యార్థుల జీవన ప్రగతికి వారి అభిరుచులు తోడైతే జీవితం సుఖమయం" అవుతుందని అన్నారు. "ఉన్నత విలువలతో కూడిన విజ్ఞానవంతమైన సమాజం" కావాలంటే విద్యార్థులు వేసే ప్రతి అడుగు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. తల్లిదండ్రుల విద్యార్థుల సందేహాలకు మరియు ప్రశ్నలకు పాఠశాల ప్రధాన అధ్యాపక బృందం స్పష్టతను, సమాధానాలను అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ డీన్స్ యు. శ్రీనివాస రావు, సరిత, ప్రిన్సిపల్స్ సుహాసిని, శోభ, విజయ సారథి, రీజినల్ ఇంచార్జీ లు, ఏ ఓ లు, సాఫ్ట్ స్కిల్స్ బృందం, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**-తాడిబోయిన రామస్వామి**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ పార్కులో గల హెల్త్ కేర్ సెంటర్ నందు ఒమేగా హాస్పిటల్, గచ్చిబౌలి వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం గం. 9.00 ల నుండి మధ్యాహ్నం గం. 2.00 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, కంటి, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈసీజీ, 2%ణ% ఎకోతో పాటు మహిళలకు ప్యాప్సిమియర్, మోమోగ్రఫి మొదలగు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ నిహాలా షరీన్ (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ సాయితేజ ( ఆంకాలజిస్ట్ ), డాక్టర్ అనుష (డెంటల్) డా %శ్రీశ్రీ% ప్రసాదరెడ్డి స్మార్ట్ విజన్ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ..మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు. అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం" కావున, కొన్ని జాగ్రత్తలు తీసుకున్న యెడల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగ, ధ్యానము, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు,పాల ఉత్పత్తులు,చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు,డ్రై ఫ్రూట్స్ వంటిపౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాలలి ని తెలిపారు. " లిసాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల ని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనలు, సలహాలు పాటించి,ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల ని సూచించారు. మనం తీసుకొనే ఆహారం సమయ పాలన పాటించాల ని తెలిపారు. 35 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ కూడా కనీసం రెండు సంవత్సరములకు ఒకసారి ప్యాప్సిమియర్, మోమోగ్రఫి వంటి క్యాన్సర్ సంబంధిత పరీక్షలు చేయించుకున్న యెడల వ్యాధి లక్షణాలు గర్తింపబడినట్టైతే, వెంటనే చికిత్స ప్రారంభించినట్లతే, ప్రస్తుతం వైద్యరంగంలో వచ్చిన అనేక పరిశోధనల వలన నూటికి నూరుశాతం వ్యాధి నయం కావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అని తెలిపారు. కావున ప్రతి ఒక్క మహిళ ఈ వ్యాధికి సంబంధించిన పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి అని అన్నారు. ఈ వైద్య శిబిరంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సీతారామయ్య, సుమన్ రెడ్డి, మంగపతి,సురేష్,శేఖర్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, వాణి సాంబశివరావుఅమ్మయ్య చౌదరి,మల్లేస్వరి, నూతక్కి పూర్ణచంద్రావు మరియు హాస్పిటల్ ప్రతినిధులు అనురాగ్,వెంకటేష్, కౌండిన్యశ్రీ నండూరి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 175 మందికి వైద్యసేవలు అందించారు.

## వరికుప్పల మహేష్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**-బిఆర్ఎస్ పార్టీ తరఫున.20.వేల ఆర్థిక సహాయం అందజేత**



(ప్రజా జ్యోతి సెప్టెంబర్22/ తలకొండపల్లి)

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త వరికుప్పల మహేష్ ఆదివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు విషయం తెలుసుకున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు,కడ్తాల సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు.మహేష్ మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ తరఫున మహేష్ కు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.విషయం తెలిసిన వెంటనే కడ్తాల్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త మహేష్ ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5000 జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మాజీ జెడ్పిటిసి దశరత్ నాయక్ రూ.5000కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి రూ. 5000 కడ్తాల మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ. 5000 మొత్తం20వేల ఆర్థిక సహాయాన్ని మృతుని భార్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు వరికుప్పల వెంకటేష్, వరికుప్పల మహేష్, జంగయ్య యాదవ్,బిక్కు నాయక్,యాదయ్య, వాస శ్రీనివాస్,మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న గుడికి విరాళాల వెల్లువ

**– రావుల పల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ 1.05 రూ, కేసారం శ్రీనివాస్ 51 వేలు**



**చేవెళ్ల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల గ్రామంలో పునర్నిర్మిస్తున్న మల్లన్న స్వామి గుడి నిర్మాణానికి విరాళాలు వెల్లువెత్తాయి. ఆదివారం రావుల పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు గోటురి రామచంద్రయ్య గౌడ్ లక్ష ఐదు వేలు, కేసారం శ్రీనివాస్ 51 వేలు అదే గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ నరేందర్ 13999 రూపాయలు మల్లన్న గుడి నిర్వహణ కమిటీ సభ్యులకు అందజేశారు. విరాళాలు అందజేసిన వారికి కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుడి పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గుత్తి మల్లేష్, దండు సత్యం, టేకులపల్లి మల్లేష్, గుత్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు తమ సేవలు అందించడంలో రాందేవ్ రావు హాస్పిటల్ ఎల్లప్పుడు ముందుంటుంది

**-రాందేవ్ రావు మెడికల్ డైరెక్టర్ కమలాకర్....**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :**

సమాజంలోని అన్ని వర్గాలకు ప్రజలకు తమ సేవలను అందించడంలో రాందేవ్ రావు హాస్పిటల్ ఎల్లప్పుడు ముందుంటుందని రాందేవ్ రావు మెడికల్ డైరెక్టర్ కమలాకర్ అన్నారు. బాలనగర్ డివిజన్ లోని ఎనిమిది పోలీసు స్టేషన్లలో గల పోలీసు సిబ్బందికి యాన్యువల్ హెల్త్ చెకప్ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 6 గంటలకు కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్, సనత్ నగర్, బాలనగర్, కూకట్ పల్లి, కె.పి.హెచ్.బి, జీడిమెట్ల, బాచుపల్లి, జగద్గిరిగుట్ట స్టేషన్లలోని ఏసిపి క్యాడర్ మొదలుకొని కానిస్టేబుల్స్ వరకు ఉన్న అన్ని విభాగాల వారికి ఈ మెగా వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. కంటి పరీక్షలు, బోన్ మినరల్ డెన్సిటీ, బి ఎం ఐ మరియు న్యూట్రిషనల్ అసెస్మెంట్ వంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పై కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు రాందేవ్ రావ్ హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ ని శాలువా, పుష్పగుచ్చాలతో సన్మానించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ, సమాజం యొక్క భద్రతకై పోలీసు శాఖ అహర్నిశలు శ్రమిస్తారు, అటువంటి పోలీసు శాఖ ఆరోగ్య భద్రత కోసమై ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ కరోనా సమయంలో పోలీసు శాఖ ఈ సమాజానికి చేసిన సేవ చిరస్మరణీయమనీ, సమాజంలోని ఏ పౌరునికి ఎటువంటి కష్టం వచ్చినా మొదటిగా సంప్రదించేది పోలీస్ శాఖ వారినే అని, సమస్యను పరిష్కరించడంలో ఎన్ని అవాంతరాలు కష్టనష్టాలు ఎదురైనా కూడా సమస్యను పరిష్కరించడమే తమ ధ్యేయంగా పోరాడే అంత గొప్ప పోలీసు శాఖ వారికి ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేయడం అనేది ఎంతో ఆనందాన్ని కలుగజేసే విషయం అని పేర్కొన్నారు. ఇటువంటి గొప్ప అవకాశాన్ని రాందేవ్ రావ్ హాస్పటల్ కు



ఇచ్చినందుకు కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు కీ, బాలానగర్ ఏసిపి హనుమంతరావు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏసీపీ హనుమంతరావు ఈ మెగా వైద్య శిబిరం పర్యవేక్షించి సమాజానికి ఇంత మంచి ఆరోగ్య సేవలను అందిస్తున్న రాందేవ్ రావు హాస్పిటల్ ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఇన్స్పెక్టర్ కె. ముత్తు, కెపిహెచ్బి ఇన్స్పెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, బాచుపల్లి ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు, అల్లాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ కే. క్రాంతి కుమార్, జీడిమెట్ల ఇన్స్పెక్టర్ జి.మల్లేష్, బాలానగర్ ఇన్స్పెక్టర్ పి. నవీన్ కుమార్, సనత్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఉదయం 6 గంటలకు రాందేవ్ హాస్పిటల్లో ప్రారంభమైన ఈ వైద్య శిబిరంలో రాందేవ్ రావ్ హాస్పటల్ కన్సల్టెంట్ డాక్టర్స్, డ్యూటీ డాక్టర్స్, నర్సులు, అడ్మిన్ మేనేజర్స్ అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ఉదయం 6 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు నిరంతరాయంగా జరిగింది. ఈ మెగా వైద్య శిబిరం రాందేవ్ రావ్ హాస్పిటల్లో నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలుగజేసే విషయమని హాస్పిటల్ యాజమాన్యమైన విక్రమ్ దేవ్ రావ్, మీరా రావు, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



**– కీమ్స్ సన్ షైన్ ఆసుపత్రి వైద్యులు విమలాకర్ రెడ్డి**

**– దేవుని ఎర్రవల్లి గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరానికి విశేష స్పందన**

**చేవెళ్ల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు కీమ్స్ సన్ షైన్ ఆసుపత్రి వైద్యులు విమలాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ శివారులోని ఎస్ఎల్వి ఫంక్షన్ హాల్లో విమలాకర్ ఫౌండేషన్ వారు కీమ్స్ సన్షైన్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీర్ణ వ్యవస్థ, క్యాన్సర్ స్క్రీనింగ్, అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, సిబిపి, లిపిడ్ ప్రొఫైల్, హెపటైటిస్, బిపిసి, వైరల్ స్క్రీనింగ్ గుండెకు సంబంధించిన ఈసీజీ 2డి ఎకో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు



విమలాకర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ తమ ఆహారపు అలవాట్లు జీవన శైలిలో మార్పులు చేసుకుని తరచుగా స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవడం వలన క్యాన్సర్ బారిన పడకుండా ఉండవచ్చని అన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందన్నారు. చాలా మందికి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలియని పరిస్థితి ఉందన్నారు. గ్రామంలో 300 పైగా ప్రజలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి దానికి తగ్గట్టుగా ఉచితంగా మందులు మరియు సూచనలు చేశారు. గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుకు సహకరించిన వాలంటరిస్ ను ఆయన అభినందించారు. గ్రామాలలో ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దినేష్ రెడ్డి, రోహన్ రెడ్డి, గౌరంగ్, మహేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ సంస్కరణలే నేడు దేశంలో అమలవుతున్నాయి





**-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి విశ్వనాథన్**

**ఉప్పల్ 22 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మెడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఉప్పల్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన ఉప్పల్ నియోజక కాంగ్రెస్ శ్రేణులు దేశంలో నేడు అమలయ్యే సంస్కరణలన్నీ కూడా నాడు ప్రధానిగా రాజీవ్‌గాంధీ హయాంలో తీసుకొచ్చినవేనని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ గొప్ప విజనరీగా గుర్తు చేశారు. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద మాజీ ఎంపీ వి.హన్మంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న రాజీవ్‌గాంధీ విగ్రహ పరిశీలన, పూజా కార్యక్రమం జరిగింది.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి విశ్వనాథన్ విచ్చేసి రాజీవ్ విగ్రహం వద్ద టెంకాయ కొట్టి పార్టీ నాయకుల, మీడియాతో మాట్లాడారు. దేశంలో రాజీవ్ గాంధీ అంటేనే ఐటీ ఆరాధ్యుడిగా పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించారు. నేడు దేశంలో అమలవుతున్న ప్రతిది కూడా రాజీవ్‌గాంధీ హయాంలోనే తీసుకొచ్చారని గుర్తు చేశారు. అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం చేశారు. అతి త్వరలోనే ప్రియాంకగాంధీ చేతుల మీదుగా రాజీవ్ విగ్రహాన్ని ప్రారంభించనున్నట్టుగా తెలిపారు. కాంగ్రెస్ శ్రేణుల సందడి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో రాజీవ్‌గాంధీ క్రికెట్ స్టేడియం వద్దకు తరలివచ్చారు. భారీగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులతో స్టేడియం వద్ద సందడి నెలకొంది. కార్యక్రమంలో మాజీ ఎంపీ వి.హన్మంతరావు, పార్టీ నేతలు జితేందర్‌రెడ్డి ప్రభుత్వ సలహాదారులు మేడ్చెల్ మల్కాజ్ గిరి కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు డీ సి సి వైస్ ప్రెసిడెంట్ జగదీష్వర్ , క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దేవరాజ్ , ట్రెసారర్ శ్రీనివాస్ (క్రీడలు ,శివసేనారెడ్డి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ ,మహిళా కాంగ్రెస్ ,ఎస్ సి సెల్ ,బీ సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ముందు ఉండే పార్టీ భారతీయ జనతా పార్టీ




**- రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్**

**-రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, చేవెళ్ల ఎంపీ కెవిఆర్**

**హైదరాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న సేవా మహా యజ్ఞంలో భాగంగా ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లో రంగారెడ్డి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రక్తదాన శిబిరం మరియు ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథులుగా లిరాజ్యసభ సభ్యులు, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశహితం కోసం, సమాజం కోసం పనిచేసే పార్టీ అని, మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన దేశానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చారని, దేశ ప్రజలందరూ కలిసి వరుసగా మూడుసార్లు మోదీ గారికి ప్రధానమంత్రిగా అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మరిన్ని సేవా కార్యక్రమాలతో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పల్లె పల్లెలో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెల్ల మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పోరెడ్డి అర్జున్, స్థానిక కౌన్సిలర్లు బోధ యాదగిరిరెడ్డి, రాజమోని రాజు ముదిరాజ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మధుమోహన్ గుప్తా, శ్రీనివాస్, మాధవ రెడ్డి, బుర్ర దిలీప్ గౌడ్, రఘు గౌడ్, చింతల రాఘవేందర్ ముదిరాజ్, మునవత్ దేవేందర్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

భగవాన్ విశ్వకర్మ దేవతల దివ్య వాస్తు శిల్పి అని, పురాణాలలో దైవవాసు శిల్పిగా గౌరవించబడ్డారని, దేవతల రాజభవనాలు ఆయుధాలు ఎగిరే రథాలు రూపకల్పన చేశారని,అలాంటి గొప్ప విశ్వకర్మ జాతిలో జన్మించడం మనందరి అదృష్టమని విశ్వబ్రాహ్మణ దిల్సుఖ్ నగర్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు శ్రీరామదాసు రవి చారి అన్నారు.ఆదివారం శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవాన్ని మధురపురి కాలనీ విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకార వీధిలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి వద్ద పూజలు అందుకున్న లడ్డు ప్రసాదాన్ని రావుల్ కోల్ బాల్ రాజు అనే విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు లక్ష 12 వేల రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారోజు జగ్జీవన్ చారి, ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గౌరవాధ్యక్షులు అందోజు సత్యం చారి, ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పర్వతం శ్రీనివాసచారి, గౌరవ అధ్యక్షులు నాగోజు రామాచారి, ప్రధాన కార్యదర్శి ఆందోజు శ్రీనివాస చారి, కోశాధికారి పోలోజు రమేష్ చారి, ప్రచార కార్యదర్శి దార్ల శ్రీనివాసచారి,రాష్ట్ర నాయకులు సాల్వా చారీ, దాతలు, సంఘాల పెద్దలకు శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటోలు అందజేశారు.మలక్పేట్ ఎల్బీనగర్ నియోజకవర్గాల విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.అనంతరం స్వర్ణకార వీధి నుండి భారీ వాహనంలో విశ్వకర్మ భగవాన్ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహాలను జై విశ్వకర్మ నినాదాలతో భారీ ఊరేగింపుగా విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులు శోభయాత్ర చేపట్టి విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం ఉప్పల్ భాగాయత్ వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎర్రోజు వేణుగోపాల్ చారి, ప్రధాన కార్యదర్శి తుడిమిళ్ళ లవ కుమార్, కోశాధికారి రాగి పని వెంకటరమణ, ఉపాధ్యక్షులు శ్రీరామదాసు వెంకటాచారి, సహాయ కార్యదర్శి చొల్లేటి శ్రీనివాసచారి,అదనపు కార్యదర్శి రవి, చైర్మన్ సత్యం చారి, కన్వీనర్ చెన్నోజు శ్రీనివాస చారి, కోశాధికారి కట్టుకునూరి రవి చారి,ఉప కోశాధికారి రమేష్, ఉత్సవ కమిటీ సలహాదారులు నరసింహ చారి, శ్రీరామదాసు శ్రీనివాసచారి, ప్రవీణ్, తిరుపతి చారి, నాయకులు శ్రీరామదాసు గోవర్ధన చారి, కీర్తి గారి అనంత చారి, రాచకొండ శ్రీనివాస చారి, దాసోజు ప్రభాకరాచారి, చింటూజు రవి,మందారపు రాంబ్రహ్మం చారి పాల్గొన్నారు.

# గ్రామీణ మంచినీటి సహాయకులకు శిక్షణ

**- నేడు చేవెళ్లలో శిక్షణ తరగతులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే యాదయ్య**

**చేవెళ్ల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):**

మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఒక్కరు లేదా ఇద్దరు గ్రామ మంచినీటి సహాయకుడిని ఎంపిక చేసి వీరికి చేతి పంపుల మరమ్మతులు బోరు మోటర్లు మరమ్మత్తులు వాటి నిర్వహణ పైపులైన్లు నల్ల కలెక్షన్లు లీకేజీల నివారణ నీటి నాణ్యత తదితర అంశాలపై శిక్షణ ఇచ్చి త్రాగునీటి వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఈ శిక్షణ తరగతులు చేవెళ్ల మొయినాబాద్ షాబాద్ శంకర్పల్లి మండలాలలో ప్రతి మండలంలో ఒక్కొక్క అంశంపై నాలుగు రోజులు గ్రామ మంచినీటి నాయకులకు శిక్షణ తరగతులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని 23 వ తేదీన చేవెళ్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు.

# వడ్డె ఓబన్న విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా

**-పీట్ల మల్లేష్ ధన్యవాదాలు తెలిపిన మల్లికార్జున గుట్ట వాసులు**

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి )





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం జీడిమెట్ల మల్లికార్జున గుట్టలో వడ్డె ఓబన్న విగ్రహానికి తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయిస్తానని తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన పీట్ల మల్లేష్ హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు మల్లికార్జున గుట్ట వాసులు. ఆదివారం జీడిమెట్ల మల్లికార్జున గుట్టకు చెందిన వల్లెపు శ్రీను, అలకుంట్ల హనుమయ్య, ముదంగుల హనుమంతు, గోదెండ్ల పరమేష్, వల్లెపు యాదయ్య, రేపని ఎల్లయ్య తదితరులు తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ లో రాష్ట్ర అధ్యక్షులుగా పీట్ల మల్లేష్ ఎన్నికైన సందర్బంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మల్లికార్జున గుట్టలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని అనుకుంటున్నామని వారికి వివరించగా వెంటనే స్పందించి వడ్డే ఓబన్న విగ్రహం తాను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ తో కలిసి రాజేంద్ర నగర్ వేముల శ్రీనుని కలిసి సంఘం విషయాలపై చర్చించారు. ఓబన్న విగ్రహాన్ని తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చిన పిట్ల మల్లేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక వడ్డెర సంఘం నాయకులు తమ ప్రాంతంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటుకు కృషి చేయాలని, వడ్డెర్ల కోసం తెలియని వారి కూడా తెలిసే అవకాశం ఉందని, ప్రతి వడ్డెర నాయకులు ఈ విషయంపై స్పందించాలని, ఓబన్న విగ్రహం కోసం ప్రయత్నాలు చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు.

# గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా చిలుకూరి మచ్చేందర్ రెడ్డి

**-ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ఏపిసి సెక్రెటరీ ఎం.రఘునందన్ రావు**

ఘట్కేసర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :



గడ్డి అన్నారం మార్కెట్ డైరెక్టర్ గా మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ కొండాపూర్ గ్రామానికి చెందిన చిలుకూరి మచ్చెందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ఏపిసి సెక్రెటరీ ఎం.రఘునందన్ రావు శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా మచ్చెందర్ రెడ్డి మాట్లాడుతూ తమను గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మార్కెట్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన నియామానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మచ్చెందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన జర్నలిస్టుల వివరాల సేకరణ చేపట్టాలి






**-జిల్లా కార్యవర్గ సమావేశంలో నిర్ణయం**

**-సహకరించాలని కోరిన జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు**

శామీర్ పేట్, సెప్టెంబర్ 22,(ప్రజాజ్యోతి)

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం యూనియన్ పకడ్బందీగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం సూరారం వి.ఐ.పి ఫంక్షన్ హాల్లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మునిపెన్నడూ లేని విధంగా జర్నలిస్టులకు హౌసింగ్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం జీవోలు జారీ చేసేందుకు ప్రత్యేక చొరవ చూపిస్తుందని తెలిపారు. ఇది ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం పెద్దలు చూపిస్తున్న మార్గదర్శకాల మేరకు సమాజంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ, మండలాల వారిగా సమావేశాలను నిర్వహించి వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించాల్సిన బాధ్యత మనపైనే ఉందని తెలిపారు. రానున్న వారం రోజులలో ప్రాంతాలవారీగా సమావేశాలను ఏర్పాటు చేసి జిల్లావ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించే ప్రక్రియను చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా మొదలైందని స్పష్టం చేశారు. జిల్లాలో సేకరిస్తున్నటువంటి జర్నలిస్టుల వివరాలను మీడియా అకాడమీకి అందజేస్తామని జిల్లా అధ్యక్షులు గడ్డమీద బాలరాజ్ స్పష్టం చేశారు. వచ్చే నెలలో జూనియర్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ముఖ్యమంత్రితో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి జర్నలిస్ట్ కృషి చేయాలని కోరారు. యూనియన్లకు అతీతంగా మండలాలు నియోజకవర్గం వారిగా సీనియార్టీ ప్రతిపాదికతన లిస్టులను తయారు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కోశాధికారి బిక్షపతి, ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోబోటిక్' శస్త్రచికిత్సలతో విప్లవాత్మక మార్పులు

**- కీళ్ల చికిత్సకు అత్యాధునిక పద్ధతులు**

**- అపోలో హాస్పిటల్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ మితిన్ ఆచి**

**- ఆర్థ్రోప్లాస్టీ ఆర్థ్రోస్కోపీ సమ్మిట్ 2024 నిర్వహణ**

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):



'రోబోటిక్' తో శస్త్రచికిత్సలు విప్లవాత్మక మార్పులకు నాందిగా చెప్పవచ్చని అపోలో హాస్పిటల్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, ఏఏఎస్ కోర్సు డైరెక్టర్ డాక్టర్ మితిన్ ఆచి తెలిపారు. ఇది ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుందన్నారు. కచ్చితమైన వైద్య సేవలకు ఆస్కారం ఉంటుందన్నారు. అపోలో హాస్పిటల్స్, అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ తో కలిసి తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ (టీఓఎస్ఏ), ట్విన్ సిటీస్ ఆర్థోపెడిక్ సొసైటీ (టీసీఓఎస్) ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్లోని అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ లో 8వ ఆర్థ్రోప్లాస్టీ ఆర్థ్రోస్కోపీ సమ్మిట్ 2024 (ఏఏఎస్) నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రోబోటిక్ శస్త్రచికిత్స దీర్ఘకాలిక సమర్థత ఇంకా పరిశోధనలో ఉందన్నారు. హిప్ రీప్లేస్మెంట్ సమయంలో కచ్చితమైన కప్ పొజిషనింగ్లో, తీవ్రమైన మోకాలి వైకల్యాలు నిర్వహించడంలో దీని ప్రయోజనాలు కాదనలేనివన్నారు. ఈ పురోగతి అధునాతన చికిత్సా ఎంపికలను మరింత సరసమైనదిగా చేస్తాయన్నారు. పెద్ద సంఖ్యలో రోగులకు అందుబాటులోకి తెస్తుందన్నారు. ఇది కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలో సమూల మార్పులకు కారణమవుతుందని తెలిపారు. ఈ చర్చలు జాయింట్ ప్రిజర్వేషన్లో అత్యంత అధునాతన పద్ధతులను, భుజం శస్త్రచికిత్సలో కనిష్టంగా ఇన్వాసివ్ కీహోల్ విధానాలను కవర్ చేశాయన్నారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, ఏఏఎస్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎన్ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర బోధనా వ్యాయామం యువ ఆర్థోపెడిక్ సర్జన్లకు విజ్ఞానం, నైపుణ్యాలు రెండింటిపై మార్గనిర్దేశం చేయడానికి రూపొందించబడిందని తెలిపారు. సరైన శస్త్రచికిత్స సూచనలు గుర్తించడంలోనూ నైపుణ్యం సాధించడంలోనూ అన్నారు. విద్యార్థులకు శస్త్రచికిత్స కచ్చితత్వం, నైపుణ్యాన్ని పెంపొందించడంలో సహాయపడిందని తెలిపారు. ఈ సంవత్సరం సమ్మిట్ మోకాలి లేదా తుంటి మార్పిడి శస్త్రచికిత్సలు అవసరం లేకుండా కీళ్ల సమస్యలకు చికిత్స చేయడానికి వినూత్న విధానాలపై దృష్టి సారించిందన్నారు. ఈ చర్చలు కీళ్ల మధ్య మృదులాస్థిని పునరుత్పత్తి చేయడానికి సంచలనాత్మక పద్ధతులను అన్వేషించాయని చెప్పారు. ఇన్వాసివ్ విధానాలు లేకుండా నిర్వహించే రోగులకు ఉపశమనాన్ని అందిస్తాయని చెప్పారు. జాయింట్ రీప్లేస్మెంట్ అనివార్యమైన సందర్భాల్లో సమ్మిట్ రోబోటిక్-సహాయక శస్త్రచికిత్సలలో తాజా పురోగతులను పరిశోధించిందని తెలిపారు.

# ఆర్టీసీ క్రాస్ రోడ్డు లో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం

సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి ప్రతినిధి)

హైదరాబాదు నగరంలోని ఆర్టీసీ క్రాస్ రోడ్ లో మాంగళ్య షాపింగ్ మాల్ 20వ స్టోర్ ను సినీ నటి కీర్తి సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి కీర్తి సురేష్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్స్ తో అతిపెద్ద షాపింగ్ షాపింగ్ మాల్ గా అవతరించిందనీ ఈ స్టోర్ ను నేను ప్రారంభించడం ఆనందంగా ఉంది, పట్టు ఫ్యాన్సీ కంచి ధర్మవరం ఉప్పాడ పట్టు చీరలతో పాటు, అధునాతన కలెక్షన్స్ తో కీడ్స్, ఎత్నిక్ వెర్ మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యములకు ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు పి ఎన్ మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు 20 స్టోర్ లు ప్రారంభించాం మరో వారంలో హైదరాబాద్ నగరంలో నార్సింగ్, మణికొండ లో ప్రారంభించబోతున్నాం, త్వరలో కర్ణాటక రాష్ట్రంలో కూడా మా స్టోర్లను విస్తరించబోతున్నాం మా మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు, అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువ



రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో తొడపనూరి అరుణ్ కుమార్, కార్తీక్, విశాల్, వరుణ్, ఫణి, సాయి పాల్గొన్నారు. అందాల తార సినీనటి కీర్తి సురేష్ చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతి యువకులు బారులు తీరారు కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతం పండగ వాతావరణం కనిపించింది. ముందుగా కీర్తి సురేష్ అభిమానులను చూసి సందడి చేసింది.

# సౌత్ ఇండియా షాపింగ్ మాల్ కొత్తగూడెం లో 36వ షోరూం కు శుభారంభం





సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి ప్రతినిధి)

సౌత్ ఇండియా షాపింగ్ మాల్వారి ఈ 36 వ షోరూం– స్థానికంగా కొత్తగూడెంలోను, ఈ పరిసరాలలోను నివసించే వారి సరికొత్త జీవన శైలికి , వ్యక్తిగత అభిరుచులకు అచ్చంగా సరితూగే షాపింగ్ అవసరాలను, వైవిధ్యభరిత వస్త్రాలను సాటిలేని నాణ్యతతో , సరసమైన ధరలకు విక్రయించటం తో పాటు అద్భుతమైన షాపింగ్ అనుభూతిని సైతం అందించగలదు. కొత్తగూడెం స్థానిక ఎం.ఎల్.ఎ శ్రీ కూనమనేని సాంబశివరావు గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కొత్తగూడెం పురపాలక సంఘ అధ్యక్షురాలు శ్రీమతి సీతామహాలక్ష్మిగారు ,జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ కె. చంద్ర శేఖర రావు గారు. విద్యానగర్ మాజీ సర్పంచ్ శ్రీ బానోత్ గోవింద్ గారు , చుంచి పల్లి మాజీ ఎం.పి.పి శ్రీమతి బడావత్ సుగుణ గారు ఆత్మీయ అతిథులుగా విచ్చేశారు. సుప్రసిద్ధ తారామణులు కుమారి నేహా శెట్టి, కుమారి పాయల్ రాజ్ పుట్ దీప ప్రజ్వలనతో శుభప్రదమైన ఆరంభానికి శ్రీకారం చుట్టారు. కొత్తగూడెం స్థానిక కస్టమర్స్ కు ఆరంభ ఆఫర్ గా అన్ని వెరైటీల పైనా కాస్ట్–టు–కాస్ట్ సేల్ ను ఆవిష్కరించారు. 36 వ షోరూం ఆవిష్కరణ తర్వాత కుమారి నేహా శెట్టి షో రూమ్ లో అన్ని వయసుల, తరాల అభిరుచులకు సరితూగే విస్తృత శ్రేణికి చెందిన కలెక్షన్స్ గురించి మాట్లాడుతూ. “ ఇక్కడ కొత్తగూడెం లోని సౌత్ ఇండియా షో రూమ్ అవిష్కరణలో భాగం కావడం విస్మయం గొలిపే అనుభవం. వస్త్రాలంకరణ కు సంబంధించి మంచి అభిరుచులు కలిగిన కొత్త గూడెం వాసులు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారి ఈ సరికొత్త షా రూమ్ లో లభించే విస్తృత శ్రేణికి చెందిన వస్త్రాలతో రాబోయే పండగలు, వివాహ వేడుకలను సంతోషంగా జరుపుకొంటారని, ఇక్కడ లభించే ఆఫర్ల ను వినియోగించుకుని, అనేక ప్రయోజనాలు పొందుతారని ఆశిస్తున్నాను.” అన్నారు. కుమారి పాయల్ రాజ్ పుట్ సౌత్ ఇండియా షాపింగ్ మాల్ తో చిరకాల అనుబంధాన్ని, అనేక పర్యాయాలు సందర్శించిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. “ఎప్పటి కప్పుడు మారే ఫ్యాషన్లను , విలాసవంతమైన పోకడలను దృష్టి లో ఉంచుకుని ఈ సంస్థ కస్టమర్లకు చేరువ కావటం లో ఎప్పుడూ ముందుంటుంది. వివాహం, పండగ, పూజ ఏ వేడుకైనా అచ్చంగా సరిపోయే వెరైటీలు ఇక్కడ లభిస్తాయి. కొత్తగూడెం వస్త్రప్రియులు ఈ మాల్ ను తప్పక సందర్శించి, మీ సరికొత్త అభిరుచులకు సరిపడే వస్త్ర శ్రేణిని పొందండి”” అన్నారామె. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సంస్థ డైరెక్టర్ శ్రీ సురేశ్ శీర్ణ మీడియా వారితో మాట్లాడుతూ, శుభారంభానికి విచ్చేసిన ప్రముఖులకూ, పెద్దలకూ, సందర్శకులకూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అత్యుత్తమ షాపింగ్ అనుభూతిని అందించడం లో తమ అంకితభావాన్ని, నిబద్ధతను వివరించారు. “” రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వస్త్రాభరణాల విషయం లో వినియోగదారుల సంతృప్తి కి అగ్ర తాంబూలం ఇస్తామని, అందుకే వారి విశాసనీయతను చూరగొన్నామని, అదే తమ సంస్థ విజయ రహస్యమని అన్నారాయన. ముఖ్యంగా నాణ్యత, సరసమైన ధరల విషయం లో మొత్తం రీటైల్ పరిశ్రమలో అగ్రశ్రేణిలో ఉండటం తమకు గర్వకారణమని, అందుకు వస్త్ర ప్రియులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సురేశ్ శీర్ణ అన్నారు. “ పట్టు గురించి అత్యంత అనుభవం , పరిజ్ఞానం , సేకరణ నైపుణ్యం కలిగిన మా బృందంచే సభ్యులు భారతీయుల ఫ్యాషన్ ట్రెండ్స్ ని లోతుగా అధ్యయనం చేశారు. అటు సంప్రదాయాన్నీ, ఇటు ఆధునిక జీవన శైలిని మేళవించి– కంచి , ధర్మవరం, ఆరణి, ఉప్పాడ, పోచంపల్లి,, గద్వాల వెరైటీలను మా షారూమ్స్ లో అందుబాటులో ఉంచారు. ఇంకో డైరెక్టర్ శ్రీ రాకేశ్ గారు ప్రెస్ వారితో మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాలలో కొత్తగూడెం షో రూమ్ తాలూకు ప్రత్యేకత గురించి వివరించారు. ఎత్నిక్ మరియు బ్రాండెడ్ ఆప్షన్స్ విషయం లో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ముందుంటుందని అన్నారు. మెన్స్ వేర్ లో తమ వద్ద విస్తృత శ్రేణికి చెందినా కలెక్షన్స్ ఉన్నాయని, కొత్తగూడెం వాసులు తప్పక సందర్శించి, కొనుగోలు చేయగలరని శ్రీ రాకేశ్ స్వాగతించారు. మరో డైరెక్టర్ శ్రీ కేశవ్ తమ షా రూమ్ లోని చూడిదార్, లేహంగాలు లేగ్గింగ్స్, గౌన్లు, కిడ్స్ వేర్, బ్రాండెడ్ లేడీ వేర్స్ లాంటి విస్తృతమైన వెరైటీలు ఇప్పటి ఫ్యాషన్స్ కు అనుగుణంగా రూపొందాయని అభిరుచి కలిగిన మహిళా కస్టమర్లను స్వాగతిస్తున్నాయని అన్నారు. కొత్తగూడెం వాసులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 36 వ షోరూమ్ ప్రారంభోత్సవ వేడుక ఘనంగా ముగిసింది.

# మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషికి అరుదైన గౌరవం




ఉప్పల్ సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి ప్రతినిధి)

మెగాస్టార్ చిరంజీవి స్వయం కృషితో ఉన్నత శిఖరాలను చేరి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలి చారు. తాజాగా మెగాస్టార్‌కి మరో గౌరవం దక్కింది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో చిరంజీవి పేరు నమోదైంది. ఈ విషయాన్ని తెలియ జేస్తూ హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో ఈరోజు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను బాలీవుడ్ స్టార్ హీరో, మిస్టర్ పర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి అందుకున్నారు.డాన్స్‌కి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు చిరంజీవి. ఆరు పదుల వయసులో కూడా అదే ఎనర్జీ, గ్రేస్‌తో డ్యాన్స్ చేస్తున్నారు. ఈ క్రమంలో 143 మూవీల్లో 537 పాటల్లో 24000 స్టెప్పులు వేసినందుకు గానూ మెగాస్టార్ గిన్నిస్ బుక్‌లోకి ఎక్కారు. చిరంజీవి పేరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో ఎక్కడంలో మెగా అభిమా నుల ఆనందానికి అవధు లు లేకుండా పోయాయి.

## పేకాట స్థావరంపై వనస్థలిపురం పోలీసుల దాడి



అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)

పేకాట రాయుళ్లు ఏకంగా మహిళా మండలి కమ్యూనిటీ హాల్ ను తమ స్థావరంగా చేసుకొని తమ జూదానికి తెర తీశారు.పోలీసుల కళ్లు గప్పి పేకాట ఆడుతున్నామని భ్రమపడిన జూదగాళ్ల ఆట కట్టించారు వనస్థలిపురం పోలీసులు.వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సాహెబ్ నగర్ కు చెందిన ముద్దగౌని బాబు,పద్మావతి కాలనీ కి చెందిన సతీష్,కమల నగర్ జక్కుల వెంకటేష్,మెడికల్ హెల్త్ కాలనీ ఆవుల ఆంజనేయులు, ఎన్జీవోస్ కాలనీ శ్రీనివాస్,సాహెబ్ నగర్ వేణు పేకాట ఆడుతున్న ఆరుగురు నిందితులను వనస్థలిపురం పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి అరెస్టు చేశారు. నిందితుల నుండి 65,650 రూపాయల నగదు,ఆరు మొబైల్ ఫోన్స్ ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

## విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి

చేవెళ్ల సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి):

మొక్కజొన్న చేనుకు అడవి పందులు రాకుండా ఏర్పాటుచేసిన విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఊరెళ్ళ గ్రామానికి చెందిన నల్లోల రాజు తండ్రి లేట్ నర్సింలు వయసు 35 సంవత్సరాలు వృత్తి కూలి పని చేసుకునేవాడు. మూడు రోజుల క్రితం ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఏక్కడికి వెళ్లిపోయాడన్నారు. మృతునికి పెళ్లి అయ్యి ఒక బాబు ఒక పాప ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పాల బిల్లులు వెంటనే చెల్లించాలి




జగదేవపూర్, సెప్టెంబర్22(ప్రజాజ్యోతి)

ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయపాల డైరీ లో పాలు పోసే పాడి రైతులకు గత మూడు నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని,వెంటనే పాల బిల్లులు చెల్లించి రైతులను ఆదుకోవాలని పీర్లపల్లి విజయ పాల డైరీ చైర్మన్ స్థానిక మాజీ సర్పంచ్ అంకిల్ల యాదవ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వ ఐయామ్ లో విజయ పాల డైరీలో పాలు పూసే రైతులకు ఆర్థిక అభివృద్ధి కోసం రుణాలు ఇచ్చి ఆదుకునే వారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు సక్రమంగా బిల్లులు కూడా చెల్లించడం లేదని విమర్శించారు.

## బాధిత కుటుంబాని కు అండగా ఉంటాం

-సీనియర్ కాంగ్రెస్ నాయకులు పంది రాజు



తొగుట సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):

వెంకట్రావుపేట కు చెందిన వడ్డే లింగయ్య మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గ్రామానికి ఎన్నో సేవలు చేసిన వడ్డే లింగం మరణం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. లింగం అంతిమ యాత్రలో పాల్గొని సంతాపం తెలిపారు.దుబ్బాక కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నాయకులు పందిరాజు 4 వేల ఆర్థిక సహాయం చేశారు.లింగం కుటుంబానికి ఎల్లవేలలో అండగా ఉంటామని తెలిపారు.లింగం కుటుంబాన్ని పరామర్శించిన వారిలో తొగుట మండల ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్ ,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ,పోతరాజు రవీందర్ ,వడ్డే రాము,భానుచందర్ ,వడ్డే నందు తదిరులు ఉన్నారు

## తిరుమల లడ్డును అప్రవితం చేసిన కారకులను కఠినంగా శిక్షించాలి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డుని ఆపవిత్రం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని సిద్దిపేట జనసేన నాయకులు మురాకర్ సాయి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లడ్డు ప్రసాదం కల్తి జరిగినందున హిందువుల మనోభావాలతో చెలగాటమాడే వారిని కఠినంగా శిక్షించాలని భగవంతునిపై విశ్వాసం లేని వారిని ఇలాంటివి చర్యలకు పాల్పడితే భగవంతుడు తగిన బుద్ధి చెప్తాడని అలాగే ఈరోజు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంకటేశ్వర స్వామి మాల ధరించడం ఆ స్వామి అనుగ్రహంతో అంతా మేలు జరుగుతుందని.భారతదేశంలోని దేవాలయాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు జాతీయస్థాయిలో సనాతన ధర్మ రక్షణ బోర్డుని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు..ఈ కార్యక్రమంలో కనకరాజు, రాకేష్, లక్ష్మణాచారి, మహేష్, ప్రసాద్, భారత్, మల్లేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు..

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- గురువులకు ఘనంగా సత్కారం

రాయపోల్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి

రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1977, 78, 79 బ్యాచ్ ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాట్సప్ వేదికగా గత కొంత కాలం నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం మృతి చెందిన గురువులు, స్నేహితులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో గురువులు నర్సింహారెడ్డి, కొండల్‌రెడ్డి,



మృత్యుంజయశర్మ, లింగారెడ్డి, వైకుంఠం, మల్లారెడ్డితోపాటు ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు పూర్వ విద్యార్థులు మామిడి బాల్ రెడ్డి ,సిద్ధిరాం రెడ్డి, రాజేశం, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అతి పవిత్రమైన తిరుపతి లడ్డుకు అపవిత్రత

-కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీశారు.

-సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఆవేశం

రాయపోల్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి

ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి పాత్రుడైన తిరుపతిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డు విషయమై రాజకీయాలు చేసుకోవడం అత్యంత బాధాకరమైన విషయం అన్నారు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ నీ దర్శనం కాకపోయినా నీ ప్రసాదం చూస్తే నిన్ను చూసినట్టే అని మురిసిపోయేవాళ్లం కానీ ఈనాడు ఈ ప్రసాదం చూస్తేనే భయపడే స్థితికి వచ్చామని , ఇకనైనా ఉన్నత అధికారులు కళ్లు తెరవాలన్నారు. తిరుపతి లడ్డు రుచి, వాసన ప్రపంచంలో ఏ లడ్డుకు ఉండదన్నారు. పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ లడ్డు



పవిత్రతను దెబ్బతీస్తున్నారన్నారు. ఇకనైనా మేల్కొని దేవాలయం పై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకోటి ప్రతినిధులు చిగుర్లపల్లి వెంకటేశం, ముడిపడిగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మృతి చాలా బాధాకరం

-దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొగుట సెప్టెంబర్22 (ప్రజా జ్యోతి ):

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ. పన్యాల ఎల్లారెడ్డి గుండె పోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్ద మాసన్ పల్లి గ్రామంలో ఆదివారం రోజున పార్థివదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భాగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి ప్రజలకు అనేక సేవలు అందిచారిని ఆయన మృతి వారి కుటుంబ సభ్యులకు పార్టీ తీరనిలోటున్నారు..ఈ కార్యకమంలో జిల్లా నాయకుడు గందారి నరేందర్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి. మాజీ సర్పంచ్ తోయేటి ఎల్లం సిలువెరి రాం రెడ్డి కన్జల్ సొసైటి డైరెక్టర్ నాయిణ రెడ్డి.నాయకులు మహిపాల్. బుస నిరంజన్ రెడ్డి.యెన్నం భూపాల్ రెడ్డి. మహిపాల్ రెడ్డి.తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊట్లేంగాల సాయి.నవీన్. సురేష్.తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లన్న కు ఘన నివాళులు



తొగుట సెప్టెంబర్22 (ప్రజా జ్యోతి ):

తొగుట మండల టి అర్ ఎస్ కన్వీనర్ గా విలువైన సేవలు అందించిన ఉద్యమ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ పన్యాల ఎల్లారెడ్డి సేవలు మరువలేమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కొనియాడారు. ఆయన అకాల మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పార్టీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అయన అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో నాయకులు కంది రాంరెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, దోమల కొమురయ్య, వేల్పుల స్వామి, లక్ష్మారెడ్డి, అరుణ్ కుమార్, బోయిని శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ సైతం నివాళులు అర్పించారు.

# తిరగని ప్యాన్ .అందని కాస్మొటిక్ .పెచ్చులూడిన స్లాబ్





**-డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

రాయపోల్ సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి

గజ్వేల్ ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు గత మూడు నెలల నుండి అందని కాస్మొటిక్ చార్జీలు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆదివారం హాస్టల్ కి వెళ్ళిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఇప్పటి వరకు పెట్టెలు ఇవ్వలేదు,దుప్పట్లు లేవు,దోమ తెరలు చినిగాయి,కిటికిలు ఇరిగాయి,తిరగని ప్యాన్లతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. వర్షాలకు స్లాబ్ పెచ్చులూడి ఎవరినెత్తి పగులతదో తెలువని పరిస్థితి ఉన్నదన్నారు.వర్షం పడ్డప్పుడు హాస్టల్ నీటితో నిండి చెరువుల తలపిస్తుందని,ఆ నీటిలో విద్యార్థులు ఈత సైతం కొట్టి జ్వరాల పాలైన సందర్భాలున్నాయని విద్యార్థులు చెబుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. ఈ సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు సాయంత్రం సమయంలో ట్యూటర్స్ ను నియమించాలి,పకడ్బందీగా మెను ను పాటించి నాణ్యమైన బోజనంఅందించాలని,సకాలంలో కాస్మొటిక్ చార్జీలు అందించి విద్యార్థుల చదువుకు సహకరించాలని కొరుతున్నాం.

# సిపిఎం పార్టీ నాయకుని పై బురదజల్లే ప్రకటనలు మానుకోవాలి



చేర్యాల ప్రజాజ్యోతి:

మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప రెడ్డి చేర్యాల ప్రాంతానికి ద్రోహం చేస్తూ చేర్యాల ప్రాంత అభివృద్ధికి ఆటంకంగా మారిండని, చేర్యాల ప్రాంతంలో భూ దందాలు నిర్వహిస్తూ, నామినేటెడ్ పదవులను అమ్ముకుంటూ స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నాడని ఇతని అవినీతి పనులను సమర్థిస్తున్న కొంతమంది తమ సొంత లాభాల కోసం పూటకో పార్టీ మారుతూ ఏ పార్టీకి అధికారం ఉంటే ఆ పార్టీ లో చేరే స్వార్థపరుల తో ప్రజల కోసం నిరంతరం పోరాడే సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డిని విమర్శించే అర్హత వారికి లేదని దీనిని సిపిఎం పార్టీ చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు తీవ్రంగా ఖండించారు. ఆదివారం రోజున చేర్యాల సిపిఎం పార్టీ కార్యాలయంలో ముస్త్యాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొంగరి వెంకట మావో, రాళ్ల బండి నాగరాజు లు మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాయకులు సిద్ధాంతపరంగా నిబద్ధతతో నిరంతరం ప్రజల కోసం పోరాడుతారని చేర్యాల ప్రాంతంలో ప్రాంత అభివృద్ధి కోసం చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని చేర్యాలలో కోర్టును ఏర్పాటు చేయాలని, చెరువు మత్తడి భూమిని కాపాడుకోవాలని, వడ్ల కొనుగోలు లో జరిగిన అవకతవకలను ఎండగట్టడంలో, అంబేద్కర్ రోడ్డు మూసివేత ను తిప్పి కొట్టడంలో ను చేర్యాల ప్రాంత ప్రజల సమస్యల పట్ల నిరంతరం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందని, ప్రజల కోసం నిస్వార్థ రాజకీయాలు చేస్తున్నామని కొమ్మూరి ప్రతాపరెడ్డి భూదాన్ భూమిని ఆక్రమించుకోలేదా, కొమ్మూరి ప్రతాపరెడ్డి వెంచర్ లో మున్సిపాలిటీకి ఎంత భూమి ఇచ్చిం డో చెప్పాలి, చెరువు మత్తడి పోరాటంలో అఖిలపక్షంతో ఉన్నట్టుండి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తో కుమ్మక్కై హైకోర్టులో వేసిన కేసులను నీరుగార్చే విధంగా చేశాడని, చేర్యాలకు వచ్చే కోర్టును రాకుండా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉండి నిర్లక్ష్యం చేస్తున్నాడని వీటన్నింటినీ ప్రజాక్షేత్రంలో నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని సిపిఎం చేసేది విమర్శలు కావని ఇవన్నీ వాస్తవాలని, ఈ వాస్తవాలను ఒప్పుకొని నీ వక్ర బుద్ధిని సరి చేసుకోవాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ వదిలిపెట్టదని కొమ్మూరి ప్రతాపరెడ్డి అవినీతి అక్రమాలను సమర్థించే తమ స్వార్థం కోసం పూటకో పార్టీ మారి అధికార కాంగ్రెస్ పార్టీ లో చేరి మా అంత గొప్పోళ్ళు లేరని విర్రవీగుతూ అర్థం లేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఇప్పటికైనా మీ నాయకుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి చేస్తున్న అవినీతి పనులను ఇకనుంచైనా చేయనీయకుండా చూసుకోండని లేకుంటే పోరాటాల పురిటి గడ్డ అయిన ఈ చేర్యాల ప్రాంత ప్రజలు మిమ్ములను వెలివేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ముఖ్య కార్యకర్తలు గొర్రె శ్రీనివాస్ దర్శనం రమేష్ ఎర్రబోస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



చేర్యాల ప్రజాజ్యోతి :

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతుని కుటుంబానికి పదవ తరగతి బ్యాచ్ కి చెందిన మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే లెనిన్ నగర్ గ్రామానికి చెందిన దాసరి ప్రభాకర్ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకుని భవిష్యత్ లో పిల్లల చదువుకు అండగా వుంటామని తోటి మిత్రులు భరోసా ఇచ్చారు. మర్రి ముస్త్యాల గ్రామంలో తనతో పాటు పదవ తరగతి 2003-2004 బ్యాచ్ కి చెందిన మిత్రులు మెమ్మున్నాము అంటూ ముందుకు వచ్చి స్నేహం అన్న మాటకు సరైన నిర్వచనం అందించారు. పదవతరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగానిలిచేందుకు 50000/- నగదును సేకరించి మృతిని కుటుంబ సభ్యులకుఅందజేశారు. ఈకార్యక్రమంలోనరేందర్,శ్రీనివాస్,రాజు,కనక రాజు,సిద్దు,వంశీ ,కిషోర్,షాదుల్ల,రాములు,బాలకృష్ణ,చంద్రం, సుధాకర్ పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం

**-వనిత క్లబ్అధ్యక్షురాలు వాణి**



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వైశ్య భవన్ లో ఆదివారం మంకాల వారి ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిద్దిపేట వాసవి వనిత క్లబ్ చేసిన సేవ కార్యక్రమాలకు 17 అవార్డులు రీజియన్ 3 అధ్యక్షుడు మాంకాల శ్రీనివాస్ అన్నపూర్ణ దంపతుల చేతుల మీదుగా అందుకున్నారు . ఈ సందర్భంగా అధ్యక్షురాలు వాణి మాట్లాడుతూ వనిత క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలకు అవార్డులు రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు . స్తూ సిద్దిపేట వనిత క్లబ్ కు మంచి పేరు తేవడానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండూరి మాధవి,పిఆర్ఓ సోమ మంజుల మరియు వారి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిక



మద్దూర్ ప్రజాజ్యోతి:

చేర్యాల మండలం కమలాయపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సింగపాక బాలయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగపాక మల్లయ్య లు ఆదివారం చేర్యాల పట్టణ కేంద్రం లో జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైతీ శ్రీనివాస్, కొలుపుల యాదగిరి, మాజీ కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి జిల్లా నాయకులు మెరుగు శ్రీనివాస్ గౌడ్ రంగు శంకర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ అందే నాని .కొమురవెల్లి మాజీ డైరెక్టర్ వజ్రోజు శంకరాచారి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కొలుపుల రాజేష్ మంజ మల్లేశం బండి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్

**-సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ**



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:

పేదల అభివృద్ధి కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం అని సిద్దిపేట నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని 31 వార్డుకు చెందిన శెనజ్ మొయిజుద్దీన్ కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆపద సమయాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్, 31 వార్డ్ ఇంచార్జి పయ్యావుల సందీప్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కలిమోద్దీన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ పట్టణ మహిళ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోషి, మంద పాండు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు వాహబ్.ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు అజ్మత్. మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ.పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయస్ కొంగ సాంబమూర్తి కొత్త మహిపాల్ రెడ్డి జిల్లా యన్ యస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రసాత్, జనార్దన్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కడవెర్గు వాగు పై వంతెన బ్రిడ్జినిర్మాణం చేపట్టాలి

చేర్యాల ప్రజాజ్యోతి :

గత 15 సంవత్సరాలుగా కడవెర్గు వాగుపై వంతెన(బ్రిడ్జి) నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ, ప్రజలు నిరసనలు చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అదే తీరుగా నేటి ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెంటనే ఆర్%డ%బి అధికారులు చర్యలు తీసుకుని ఈ వంతెన (బ్రిడ్జి) నిర్మాణాన్ని చేపట్టాలని సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడవెర్గువాగు వద్ద ప్రజలు,వాహనదారులు ఈ రోడ్డు వెంట వాగులో నుండి వెళుతున్న ప్రయాణికులు, వారు పడుతున్న ఇబ్బందులను పరిశీలించి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి ఈ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ అనేక విధాలుగా నిరసన చర్యలు చేపట్టి అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ గతంలో మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన హయాంలో బ్రిడ్జి నిర్మాణం చేపడతానని శంకుస్థాపన చేసి మూడుసార్లు పనులను ప్రారంభిస్తున్నట్టు శంకుస్థాపన టెంకాయలు కొట్టడం జరిగిందని ఈ బ్రిడ్జి నిర్మాణం కొబ్బరికాయలు కొట్టడం శంకుస్థాపన శిలా పలకాలను వేయడం వరకే ఉండిపోయిందని దీనికి సంబంధిత అధికారులు ప్రభుత్వం తగిన రీతిలో పనులు చేపట్టేందుకు నిధులను కేటాయించకపోవడం వారి చేతగానితనానికి నిదర్శనమని, ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ బ్రిడ్జి నిర్మాణం తన సొంత డబ్బులతోనైనా చేయిస్తానని ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేశాడని తను గెలిచి 9 నెలలు గడిచిన ఈ ప్రాంత అభివృద్ధి పైన గాని, ఈ ప్రాంత ప్రజల, రైతుల సమస్యల పైన గాని దృష్టి సారించకుండా చేర్యాల ప్రాంతానికి చుట్టం చూపుగా వచ్చి పోతున్నాడు తప్ప ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోవడంలేదని, మరియు మన నియోజకవర్గ అధికార కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి కూడా చేర్యాల ప్రాంత అభివృద్ధిని మరిచి ప్రజల సమస్యలను మరిచి భూ కబ్జాలు, రియల్ ఎస్టేట్ దందాలు, నామినేటెడ్ పోస్టుల అమ్మకాల వ్యవహారం తో సొమ్ము చేసుకుంటున్నాడని ఇది



సరైనది కాదని ప్రజా సమస్యలను, అభివృద్ధిని మరచి వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిగారికి, నియోజకవర్గ అధికార పార్టీ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి గారికి సిపిఎం పార్టీగా మేము మరోసారి గుర్తు చేస్తున్నామని ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కడవెర్గు, పెద్దరాజుపేట పోతిరెడ్డిపల్లి, నాగపురి, శభాష్ గూడెం గ్రామ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాన్ని చేపడుతామని హెచ్చరించారు.ఆర్%డ%బి అధికారులు ఈ వంతెన( బ్రిడ్జి) నిర్మాణం పట్ల వెంటనే చర్యలు చేపట్టాలని నిత్యం ప్రజలకు ఇబ్బందికరంగా మారిన, ప్రమాదాలకు నిలయంగా మారిన ఈ వాగు వద్ద రోడ్డు పరిస్థితిని ఆర్%డ%బి అధికారులు పరిశీలించాలని బ్రిడ్జి నిర్మాణానికి సరిపడా డబ్బులు కేటాయించి నిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి,గొర్రె శ్రీనివాస్, కనకయ్య, దర్శనం రమేష్, పార్టీ శాఖ కార్యదర్శులు మరియాల సత్తయ్య, గర్నపల్లి చంద్రం, గంధాల బాలు, కార్యకర్తలు ధన్న రమేష్, బొడ్డు ప్రకాష్ ,మేరబోయిన రాజు, పుల్లంపల్లి మహేష్, మడికొండ పోచయ్య, ల్యాగల చంద్రయ్య, నరసింహారెడ్డి, జోగేల్లి బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలలో ప్రతిభ చాటిన కేరళ స్కూల్ విద్యార్థిని





**-జిల్లాలోనే 2వ బహుమతి గెలుపొందిన విద్యార్థిని వైష్ణవి**

**-రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాల యాజమాన్యం హర్షం**

హుస్నాబాద్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):

హైదరాబాద్ శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో వికాస తరంగిణి, ట్రస్మా వారు ఈనెల 21 న స్వాతంత్రం తెచ్చిన ఫ్రీడమ్ ఫైటర్స్ కు కృతజ్ఞత చెప్పడం అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో సిద్దిపేట జిల్లాలో 2వ బహుమతి పట్టణంలోని కేరళ హై స్కూల్ విద్యార్థిని వైష్ణవి గెలుపొందడంతో చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా బహుమతి, అవార్డు 3వేలు రూపాయలు అందుకోవడం జరిగిందని పాఠశాల చైర్మన్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్ అల్లె శైలేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృతజ్ఞత అనే అంశం పైన వ్యాసరచన పోటీలు పెట్టడానికి కారణం మనం పీల్చుతున్న గాలికి, తాగుతున్న నీరుకు, నివసిస్తున్న భూమికి, మన దేశ భద్రతను కాపాడుతున్న సైనికులకు, మనకు సాయం చేస్తున్న వారి పట్ల అందరికీ కృతజ్ఞత చెప్పడం అనేది విద్యార్థి దశనుండే అలవర్చుకోవాలన్న




ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించమని చిన్న జీయర్ స్వామి వెల్లడించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ బాధ్యత అంతా పేరెంట్స్, టీచర్స్ పైన ఉంటుందని మనందరం కలిసి దీన్ని సాధించాలన్నారు. అనంతరం చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా వైష్ణవి అవార్డు తీసుకోవడం పట్ల పాఠశాల యజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు అభినందిస్తూ ఆనంద వ్యక్తం చేశారు.

# కూకట్‌పల్లిలో హైడ్రా బీఆర్ఎస్ నేత అక్రమ నిర్మాణాలు కూల్చివేత





**-నోటీసులు, సమయం కూడా ఇవ్వకుండానే కూల్చేసిన హైడ్రా**
**-కూల్చివేతల్లో బాధితులు హైడ్రాపై నానా రచ్చ**
**-నోటీసులు ఇచ్చుంటే తామే ఇళ్ళను ఖాళీ చేసేవాళ్ళమన్న బాధితులు**

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

కూకట్ పల్లిలో ఆదివారం ఉదయం మొదలైన కూల్చివేతల్లో బాధితులు హైడ్రాపై నానా రచ్చ చేస్తున్నారు. కూల్చివేతలపై తమకు నోటీసులు కూడా ఇవ్వకుండానే బుల్డోజర్లు, పొక్లైనర్లతో వచ్చి కూల్చేస్తున్నారంటు బాధితులు గోలగోల చేస్తున్నారు. నల్లచెరువును ఆక్రమించి చేసిన నిర్మాణాలను కూల్చేసే టార్గెట్ తో హైడ్రా ఆదివారం ఉదయమే రంగంలోకి దిగింది. 27 ఎకరాల విస్తీర్ణంలోఉండాల్సిన నల్లచెరువులో 14 ఎకరాలు ఆక్రమణలకు గురైనట్లు హైడ్రా నిర్వహించిన సర్వేలో తేలింది అన్నీ కోణాల్లో ఆక్రమణలను నిర్ధారించుకున్న హైడ్రా ఆదివారం ఉదయమే కూల్చివేతలు మొదలు పెట్టేసింది. నల్లచెరువు పరిధిలోని కూకట్ పల్లిలో నిర్మించిన 18 భవనాలను హైడ్రా కూల్చేసింది. దాంతో అందులో నివాసముంటున్న వాళ్ళంతా హైడ్రాతో పాటు రేవంత్ రెడ్డిని కూడా శాపనార్ధాలు పెడుతున్నారు. రూపాయి రూపాయి కూడబెట్టుకుని, ప్రభుత్వంనుండి అన్ని అనుమతులు తీసుకుని కట్టుకున్న తమ ఇళ్ళను హైడ్రా ఇపుడు కూల్చేయటం ఏమిటని బాధితులు నిలదీస్తున్నారు చెరువును ఆక్రమించి ఎవరో లే అవుట్ వేస్తే దానికి జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు ఏమిచేస్తున్నారంటూ బాధితులు మండిపోతున్నారు. తప్పుడు లే అవుట్లు వేసినపుడు ప్రభుత్వం ఎలాగ అనుమతిచ్చిందని ప్రశ్నిస్తున్నారు. లే అవుట్లకు అనుమతించి, తాము ఇళ్ళు కట్టుకునేందుకుఅనుమతిచ్చినపుడు ఈ ప్రాంతమంతా నల్లచెరువు ఫుల్ ట్యాంక్ లెవల్, బఫర్ జోన్ పరిధిలో ఉందన్న విషయం ప్రభుత్వానికి తెలీదా అంటు గోలగోల చేస్తున్నారు. హైడ్రా కూల్చేసేముందు తమకు కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదని బాధితులు ఆరోపించారు. అయితే తాము 15 రోజుల ముందే నోటీసులు జారీచేసినట్లు హైడ్రా అధికారులు చెబుతున్నారు. నోటీసులు ఇచ్చుంటే తామే ఇళ్ళను ఖాళీ చేసేవారమని బాధితులు రోడ్డునపడి రోధిస్తున్నారు. విషయం ఏమిటంటే ఉదయమే హైడ్రా కూల్చివేతలకు దిగటంతో చాలామంది యజమానులు, అద్దెకు ఉంటున్నవాళ్ళు ఇంకా నిద్రలో నుండి లేవనుకూడా లేదు. ఆదివారం కావటంతో చాలామంది నిద్రలోనే ఉన్నారు. అలాంటిది తమ ఇళ్ళబయట ఏవో శబ్దాలురావటంతో ఉలిక్కిపడి లేచి ఇళ్ళలోనుండి బయటకు వచ్చారు. బయటకు వచ్చి చూస్తే ఏముంది కాంపౌడ్ వాళ్ళు కూలిపోతున్నాయి. ఏమి జరుగుతోందో అర్ధమవ్వటానికి ఇళ్ళల్లో ఉంటున్న వాళ్ళకి కాసేపు పట్టింది. వెంటనే హైడ్రా తమిళ్ళను కూల్చేస్తోందన్న విషయం అర్ధమై వెంటనే రోడ్లపైకివచ్చేసి గోలమొదలు పెట్టారు. పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా అన్నీ ఇళ్ళను కూల్చేసింది. బాధితులు ఎవరూ కూల్చివేతలకు అడ్డంపడకుండా హైడ్రా ముందుగానే అన్నీ జాగ్రత్తలు తీసుకుంది. కూల్చివేతలను కాసేపు ఆపితే ఇంట్లోని విలువైన వస్తువులను తెచ్చుకుంటామని బాధితులు ఎంతగా రిక్వెస్టు చేసినా హైడ్రా అధికారులు సమయం ఇవ్వకుండా కూల్చివేతలను పూర్తి చేసారు. కూల్చివేతల మధ్యలోనే కొందరు తమ ఇళ్ళలోని విలువైన వస్తువులను తెచ్చుకోవాల్సొచ్చింది.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్





కోహెడ,సెప్టెంబర్ 22(ప్రజా జ్యోతి)

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోహెడ గ్రామంలో, బంధం నుంచి పోచమ్మ వాడలో నివాసముంటున్న గ్రామస్తుల ఇళ్లలోకి భారీగా నీరు చేరి, ఇంటి సామాగ్రి, వంటపాత్రలు నీట మునిగాయి. ఈ విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు నీట మునిగిన ఇళ్లను పరిశీలించి..,80 కుటుంబాలకు నిత్యావసర సరుకులు ఆదివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లయన్స్ క్లబ్ తరుపున కోహెడ ప్రజలకు ఎంతో సహాయం చేశామని తెలిపారు.లైన్ మెంబర్స్ అందరూ తలా కొంత డబ్బు అందించారని, కరీంనగర్ జిల్లా 320-జి లయన్స్ క్లబ్ సహకారంతో బియ్యం బస్తాల దుప్పట్లు తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేశామన్నారు.ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గంగం సంతోష్ రెడ్డి, సెక్రెటరీ కందారాపు ప్రసాద్, ట్రెజరర్ బండ జగన్, క్యాబినెట్ మెంబర్స్ దొమ్మాట జగన్ రెడ్డి, పొన్నాల లక్ష్మణ్, జెడ్సి లంబు సుధాకర్ రెడ్డి, ఆర్సి కొండ రాంబాబు, హంగర్ రిలీఫ్ చైర్మన్ నర్సింగరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ సెక్రెటరీ శివ కాంత్, ట్రీస్ బట్ట వినోద్,పిఆర్ఓ ఎనగందుల మునీందర్, ఆంటీ పాల్ చైర్మన్ అనుమాండ్ల రాజిరెడ్డి,డి సిఎస్ జాయింట్ సెక్రెటరీ ప్రసాద్ రావు, లైన్స్ క్లబ్ 320జి గవర్నర్ నడిపెల్లి వేంకటేశ్వర రావు, డాక్టర్ తిరుపతి రెడ్డి,జాలిగం శంకర్,జాలిగం రాజు తదితరులు పాల్గొన్నారు.

# నెల 29 న మంజీరా రచయితల సంఘం 38 వ వార్షికోత్సవం



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఆదివారం రోజున మంజీరా రచయితల సంఘం వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంజీరా రచయితల సంఘం 38 వ వార్షికోత్సవం ఈ నెల 29 ఆదివారం రోజున సిద్దిపేట లో జరుగుతుందని మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచారి, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి, మరసం ప్రతినిధులు, జి. తిరుపతి రెడ్డి,పప్పుల రాజి రెడ్డి,తైదల అంజయ్య,తోట అశోక్, అలాజ్ పూర్ కిషన్, మచ్చ రాజశేఖర్ రెడ్డి, వెంకట సత్యకుమార్,సుదగోని మధు, నాంపల్లి రాజు, లు తెలిపారు. విపంచి ఆడిటోరియం లో ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం అవుతుందని తెలిపారు.ప్రారం భోపన్యాసకులుగా ప్రముఖ సాహితీ వేత్త, ఆంధ్ర జ్యోతి దినపత్రిక సంపాదకులు కె. శ్రీనివాస్, విశిష్ట అతిధిగా ప్రఖ్యాత కవి, కబీర్ సమ్మాన్ పురస్కార గ్రహీత కె. శివారెడ్డి, అత్మీయ అతిధులు గా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఉద్యోగ సంఘాల నేత దేవి ప్రసాద్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నేత కె. విరాహత్ అలీ, జి. తిరుపతి రెడ్డి, జి. పాపయ్య, గ్యాదరి పరమేశ్వర్,లు హాజరావుతారని తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా రెండవ సభ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు రెండవ సభ సాహితీ వేత్తలు దాశరథి, ఆరుద్ర, బిరుదురాజు రామరాజు ల శతజయంతి సందర్భంలో జరుగుతుందని తెలిపారు. ఈ సభలో "ఆరుద్ర సాహితీ స్ఫూర్తి "అనే అంశం పై ప్రఖ్యాత కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, "బిరుదురాజు రామరాజు పరిశోధనలు సాహిత్యం" అనే అంశం పై ప్రొఫెసర్ కాశీం, "దాశరథి కవితా చైతన్యం "అనే అంశం పై ప్రముఖ కవి గాయకుడు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ లు ప్రసంగిస్తారని తెలిపారు.అనంతరం మరసం కవులతో కవి సమ్మేళనం ఉంటుందని తెలిపారు.ఈ సభల్లో మరసం కవుల కవితా సంకలనం "జోట పాటలు, సిద్దెంకి యాదగిరి కథా సంకలనం "మూడు గుడిసేల పల్లె " పిట్టల మధు కవితా సంకలనం "మధు గాయాలు" కవితా సంకలనం ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు సభలో షేక్ బాబా, అక్కారం సత్తయ్య, జహంగీర్ కళాబృందాలచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

# ఎమ్మెల్యే హరీష్ రావును కలిసిన బీఆర్ఎస్వి నాయకులు

సిద్దిపేట(నంగునూర్)ప్రజాజ్యోతి:



సిద్దిపేట నియోజకవర్గనికి చెందిన బీఆర్ఎస్వి నాయకులు ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ను హైదరాబాద్ లోని అయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమం లో జేపీ తండా మాజీ సర్పంచ్ భూక్య బిక్షపతి నాయక్,బీఆర్ఎస్వి నంగునూర్ మండల అధ్యక్షులు గోవిందారం రవి,నాయకులు బాబు ,నారాయణరావు పేట మండల బీఆర్ఎస్వి అధ్యక్షులు ఆకుల సతీష్, బీఆర్ఎస్వి నంగునూరు మండల ఉపాధ్యక్షులు అప్పల శేఖర్ యాదవ్,పెంబర్తి అనిల్ యాదవ్, ఏలా భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.